RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ  సంపుటి : 12  సంచిక : 102  మంగళవారం, జూలై 23, 2024,  పేజీలు - 8  వెల : 3/-




## ఆరోగ్యశ్రీలో కొత్తగా 163 చికిత్సలు

### మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

**హైదరాబాద్,జూలై22:** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ చికిత్సకు సంబంధించిన ధరలను సవరించింది. 1,375 ప్యాకేజీల ధరలను సవరిస్తూ జీవో 30ని జారీ చేసింది. మిగిలిన 297 ప్యాకేజీ ధరల్లో మార్పు లేదని ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసింది. అదే సమయంలో కొత్తగా 163 చికిత్సలను చేరుస్తూ నిర్ణయం తీసుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సగటున 20 నుంచి 20శాతం రేట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్యశ్రీలో కొత్తగా తీసుకున్న నిర్ణయాలతో ప్రభుత్వంపై రూ.438 కోట్ల భారం పడుతుందన్నారు. ఆరోగ్యశ్రీకి సంబంధించి అదనపు ఖర్చు రూ.600 కోట్లు పెరిగిందన్నారు. ట్రస్ట్ ద్వారా దాదాపు 6 లక్షల మందికి బాసటగా ఉందన్నారు. కొత్త ప్రొసీజర్స్‌తో మరో లక్షన్నర కుటుంబాలను ఆదుకోబోతుందన్నారు. 79లక్షల కుటుంబాలకు ఆరోగ్యపరంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇదిలా ఉండగా.. ఆరోగ్యశ్రీ పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించే పథకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే.

## నేటినుంచి తెలంగాణ అసెంబ్లీ

### దివంగత లాస్య నందితకు నివాళి



**హైదరాబాద్,జూలై22:** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభమవుతుంది. అనంతరం దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు అసెంబ్లీ సంతాపం తెలుపునున్నది. లాస్య నందితకు సంతాపం తెలిపే తీర్మానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెడుతారు. సంతాపం అనంతరం శాసనసభ నిరవధికంగా వాయిదాపడనున్నది. సభ వాయిదా అనంతరం సభా వ్యవహారాల కమిటీ భేటీ కానున్నది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల పనిదినాలు, అజెండాను బిజినెస్ అడ్వైజరీ కమిటీ ఖరారు చేయనున్నది. శాసనమండలి బుధవారం నుంచి ప్రారంభం అవుతుంది. తాజా సమాచారం ప్రకారం సమావేశాలు ఆగస్ట్ 2 వరకు జరిగే అవకాశం ఉంది. రైతురుణమాఫీ, రైతుభరోసా, ఇతర పలు అంశాలపై సభలో చర్చించే అవకాశం ఉంది. ఆర్థికస్థితి సమా మేడిగడ్డ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. సమావేశాలకు సంబంధించి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాహుల్‌తో సిఎం, మంత్రుల భేటీ

### రైతురుణమాఫీని వివరించిన సిఎం రేవంత్

### వరంగల్‌లో కృతజ్ఞత సభకు ఆహ్వానం



**న్యూఢిల్లీ,జూలై22:** రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజాగా అమలు చేసిన రైతు రుణమాఫీ సహా పలు అంశాలపై చర్చించారు. రుణమాఫీ మూడు దఫాలుగా ఇవ్వనున్నామని, మెదటి విడతలో భాగంగా రూ.6వేల కోట్లతో రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేసినట్లు రాహుల్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెలాఖరున నిర్వహించే వరంగల్ కృతజ్ఞతా సభకు రావాలంటూ రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల అమలు తీరును వారికి వివరించినట్లు భట్టి చెప్పుకొచ్చారు.

# మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.పది వేల కోట్లు ఇవ్వండి


- జల్ జీవన్ మిషన్ నిధులు విడుదల చేయండి.. - గ్యాస్ సబ్సిడీ ఓఎంసీలకు ముందుగానే చెల్లించేయండి
- పౌరసరఫరాల శాఖ బకాయిలు విడుదల చేయండి...
- కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, హర్‌దీప్ సింగ్ పూరీ, జోషిలకు సిఎం రేవంత్ వినతి



**న్యూఢిల్లీ,జూలై22:** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు జాతీయ నది పరిరక్షణ ప్డణాళిక కింద రూ.పది వేల కోట్లు కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్న మూసీ నదిని దేశంలో మరెక్కడ లేని విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు సి.ఆర్.పాటిల్, హర్ దీప్ సింగ్ పూరీ, ప్రహ్లాద్ జోషిలను ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరు అంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీలో చేరే మురికి నీరును శుద్ధి చేయడం, వరద నీటి కాల్వల నిర్మాణం, స్థాయి పెంపు, మూసీ సుందరీకరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక కింద దక్కన్ పీఠభూమిలోని నదుల పరిరక్షణ, అభివృద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కోట్లు కేటాయించాలని కోరారు. గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇళ్లకు నల్లా నీరు అందుతోందని, ఇటీవల తాము చేపట్టిన సర్వేలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని తేలిందని వివరించారు. ఆ ఇళ్లతో పాటు పీఎంఏవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. 2019లో జల్‌జీవన్ మిషన్ ప్రారంభించినా నేటి వరకు రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణలో రూ.500కే గ్యాస్ సరఫరాకు సంబంధించిన సబ్సిడీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) చెల్లించే సదుపాయాన్ని కల్పించాలని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి పూరీని పార్లమెంట్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంసీలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే వినియోగదారులు రూ.500 చెల్లించి సిలిండర్ తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగానే రాయితీని తాము ఓఎంసీలకు చెల్లిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలా వీలుకాని పక్షంలో వినియోగదారులకు తమ ప్రభుత్వం చెల్లించే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి సోమవారం కలిశారు.

# తెలంగాణలో మరో మూడ్రోజులు వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు హెచ్చరిక - కలెక్టర్లు, ఎస్పీలతో సిఎస్ శాంతికుమారి సమీక్ష



**హైదరాబాద్,జూలై22:** మరో మూడు రోజులు వర్షాలు ఉన్నందున్న అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. తెలంగాణలో వర్షాలు, వరదల ప్రభావంపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా.. పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు తెగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని చెప్పారు. జిల్లాల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, భద్రాద్రి.. ములుగు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించాలని అధికారులకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాగల మూడు రోజులపాటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం సోమవారం బలహీనపడి తూర్పు మధ్యప్రదేశ్, పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృత మైంది. దీని అనుబంధ ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6కి.మీ ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఆగ్నేయం వైపు వంగి ఉంది. రుతుపవన ద్రోణి ఇవాళ జైసల్మేర్, అజ్మీర్, గుణ, తూర్పు మధ్యప్రదేశ్ పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై అల్పపీడనం మీదుగా వెళ్తూ.. తూర్పు- మధ్య బంగాళాఖాతం వరకు సగటున సముద్రమట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. మరోవైపు తెలంగాణలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలు తడిసిముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. సోమవారం భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అప్రమత్తమైన అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు.

## అధికారుల నిర్లక్ష్యమే కారణం

### పెద్దవాగు దుర్ఘటనపై మంత్రి పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం,జూలై22:** అధికారుల నిర్లక్ష్యంతోనే పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ప్రాజెక్టును పరిశీలించి మాట్లాడారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ప్రమాదం జరిగేది కాదన్నారు. పైనుంచి వచ్చే వరదని అంచనా వేయకుండా అధికారులు నిర్లక్యం వహించారని పేర్కొన్నారు. నష్టానికి బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు ఇచ్చాం. విచారణలో తేలితే వారు శిక్షార్హులు అవుతారు. నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయింది. ఈ ఇసుక తీసేందుకు కొంత నగదు సాయం చేస్తున్నాం. పత్తి, వరి పోయిన వారికి విత్తనాలు ఉచితంగా ఇస్తున్నాం. కొట్టుకుపోయిన గొర్రెలకు ప్రభుత్వం రూ.3 వేలు పరిహారం అందిస్తాం. ఆవులు, గేదెలకు ఒక్కో దానికి రూ.20 వేలు ఇస్తాం. సోమవారం ఉదయం ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ మరమ్మతులకు రూ.8 కోట్లు మంజూరు చేశాం. వరద వల్ల నీట మునిగి ఇళ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా మంజూరు చేయిస్తాం. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా రైతు రుణమాఫీ చేశాం. లక్ష రూపాయల లోపు ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ జరిగిందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## భద్రాచలం వద్ద పెరిగిన గోదావరి

### కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక



**భద్రాచలం,జూలై22:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద నీరు పోటెత్తుతోంది. దీంతో భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. సాయంత్రం 7 గంటల సమయానికి గోదావరి నీటి మట్టం 49.04 అడుగులకు చేరింది. నీటి మట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. మరోవైపు ధవళేశ్వరం వద్ద గోదావరి ఉద్ధృతి క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గోదావరి నీటిమట్టం 13.3 అడుగులకు చేరింది.

రెండో ప్రమాద హెచ్చరికకు వరద చేరువవుతోంది. ఎగువ నుంచి భారీ మొత్తంలో నీరు వచ్చే అవకాశం ఉండటంతో.. ముందస్తుగా 12,500 క్యూసెక్కుల చొప్పున నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పి. గన్నవరం, ఐనవిల్లి, రాజోలు, కొత్తపేట, ముమ్మిడివరం లంకల్లో వరదనీరు చుట్టుముట్టింది. లంక గ్రామాల ప్రజలు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

## నూతన న్యాయ చట్టాలపై మీ వైఖరేంటి

### ప్రభుత్వానికి బిఆర్ఎస్ నేత కెటిఆర్ లేఖ



**హైదరాబాద్,జూలై22:** దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాలపైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలి అని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కేటీ ఆర్ బహిరంగ లేఖ రాశారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యం తరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయి.

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డ ధమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ రాజా మల్లేశం




**కీసర, వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ.. దామ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ రాజా మల్లేశం 50,000/రూపాయలు ఫిర్యాదు దారుడి నుండీ డిమాండ్ చేశాడు.

10 గుంటల భూ వివాదంలో బాధితుడు వెంకట్ దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్ ఆశ్రయించాడు. అట్టి పదిగుంటల భూమి వివాదం కోర్టు స్టేటస్కో ఆర్డర్ ఉన్నప్పటికీ దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్ 10 గుంటల భూమిని వైన్స్ నిమిత్తం పర్మిషన్ ఇచ్చారని అట్టి భూమి కోర్టులో ఉందని దమ్మైగూడ మున్సిపల్ కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులకు బాధితుడు వెంకట్ ఫిర్యాదు చేశారు. అదే కాకుండా ప్రభుత్వ భూమిలో అడ్డు గోడ పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మునుపు దమ్ముయి గూడ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఫిర్యాదు స్వీకరించిన కమిషనర్ గత నాలుగు నెలల నుండి రేపు మాపు అంటూ కాలం గడపడమే జరుగుతుంది కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఆఖరుకు రెండు నోటీసులు ఇష్యూ చేయడం జరిగిందని బాధితుడు వెంకట్ తెలిపాడు. ఎదుటి వ్యక్తి తన నిర్మాణాన్ని కూల్చివేయకుండా డబ్బులు ఇస్తానని ఒప్పుకున్నారు ఒకవేళ మీరు కూడా అంతకుమించి డబ్బులు ఇవ్వగలిగితే మేము తక్షణమే అట్టి నిర్మాణాన్ని కూల్చివేస్తామని దమ్ముయిగూడ మున్సిపల్ కమిషనర్ అన్నారని బాధితుడు వెంకట్ తెలిపాడు. దానికి నా వద్ద డబ్బులు లేవని బాధితుడు వెంకట్ మొరాయించుకోగా ఒకవేళ మీ దగ్గర డబ్బులు లేనట్టయితే మళ్లీ కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకోమని మున్సిపల్ కమిషనర్ సలహా ఇచ్చారు.అని అన్నారని బాధితుడు తెలియజేశారు. బాధితుడు కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తెచ్చుకున్న నెల రోజులు అయినప్పటికీ మున్సిపల్ కమిషనర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని., వెళ్లి అడగగా మున్సిపల్ కమిషనర్ 50 వేల రూపాయలు డిమాండ్ చేశారని దానికి గతంలో 20,000 రూపాయలు చెల్లించడం జరిగిందని సోమవారం రోజున మిగతా 30,000 రూపాయలు మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య కి ఇస్తుండగా ఏసీబీ అధికారులు మున్సిపల్ కమిషనర్ ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. అనంతరం ఎసిబి అధికారి మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్యను అదుపులోకి తీసుకున్నామని రాజ మల్లయ్య పై దర్యాప్తు జరుగుతుందని తెలిపారు.

## భారీగా వ్యర్థ రసాయన జలాలు విడుదల



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామికవాడలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం ముసుగులో హెటీరో ల్యాబ్ పరిశ్రమ పెద్ద ఎత్తున రసాయన వ్యర్థ జలాలను బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేయడంపై జేఏసీ కమిటీ సభ్యులు టాస్క్ఫోర్స్ బృందం ఆదివారం రాత్రి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని పిసిబికి ఫిర్యాదు చేశారు. ప్రజారోగ్యం, భద్రతకు యాజమాన్యం విఘ్నతం కలిగిస్తుందని జేఏసీ కమిటీ చైర్మన్ దండే రమాకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.**
బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని రాష్ట్ర అధికార ప్రతినిధి విట్టల్ అన్నారు. సంగారెడ్డి లోని పార్టీ కార్యాలయంలో సోమవారం పదాధికారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. బిజెపి గత సంవత్సరం కంటే ఈసారి ఎంపీ సీట్లు ఎమ్మెల్యే సీట్లు ఎక్కువ గెలిచిందని అలాగే కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే స్థానిక సంస్థలలో కూడా ఎక్కువ స్థానాలు సాధించుకోవచ్చని అధికార ప్రతినిధి విట్టల్ తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్నటువంటి మోసాలను గ్రామాల్లోకి వెళ్లి వైఫల్యాలను ప్రజలకు పూర్తిగా వివరించి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు సంగారెడ్డిలో విద్యుత్ కోత



**సంగారెడ్డి వాస్తవతెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.**
సంగారెడ్డి పట్టణం లోని పాత బస్టాండ్ సమీపంలోని 11వ కెవి మరమ్మత్తుల కారణంగా ఈనెల 23 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏ ఈ సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని నలందనగర్, రాంనగర్, బ్రాహ్మణవాడ, కింది బజార్, కట్ట కొమ్ము, శ్రీనగర్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ప్రజలు సహకరించాలని ఏ సంతోష్ కోరారు.

## పాఠశాలల 2023-24 గ్రాంటుల ఆడిట్



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
జిన్నారం మండలం లోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2023-24 గ్రాంటుల ఆడిట్ నిర్వహణ సోమవారం పటాన్చెరువులో జరిగి ంది. ఈ ఆడిట్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆడిటర్ అమర్, జిన్నారం మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ పాల్గొన్నారు.

## భద్రత కోసమే మై ఆటో ఇజ్ సేఫ్ కార్యక్రమం



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
జిన్నారం మండల కేంద్రంలో మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమాన్ని సిఐ సుధీర్ కుమార్, ఎస్ఐ నాగలక్ష్మి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజల సురక్షిత ప్రయాణం మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో ఆటో డ్రైవర్ సీట్ వెనకాల క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి స్క్రీన్ షాట్ తీసి పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే ఆపదను గుర్తించి స్పందిస్తారని స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారానికి నేరుగా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి చెప్పుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### 136 ప్రజావాణి దరఖాస్తులు స్వీకర



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలి కానీ ఇతరుల మీద ఆధారపడరాదని సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న136 అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-18, ధరణి భూ సమస్యలు-36,, పింఛన్లు కొరకు-08, రుణమాఫీ-07, ఇతర సమస్యలు-67 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు

## మేడ్చల్ లో ఘనంగా “గురు పౌర్ణమి” వేడుకలు

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ పట్టణంలో గల సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టీపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి శ్రీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,గురుపౌర్ణమి సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కలిసి మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ హాజరై సద్గురు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ మనిషి ప్రవర్తన,నడవడిక మంచిగా ఉండాలంటే మంచి గురువు సాంగిత్యం ఉండాలన్నారు.మన మంచి కోరి సన్మార్గాన్ని చూపే ప్రతి వ్యక్తి గురువుతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ ధాత్రిక సింహం వంజరి,ఆలయ కమిటీ సభ్యులు బాలు యాదవ్,శానాల విష్ణు చారి,పూల నారాయణ, రమేష్,శేఖర్,రమేష్ మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మెన్ చీర్ల రమేష్ కురుమ, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ కౌడే మహేష్ కురుమ, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల నాగభూషణ (బుషి),గోమారం బాల్ రెడ్డి, కనకాల శివ కుమార్ (బిపిటి) రాజు,ఉదండపురం సత్యనారాయణ, ఎన్ ఎస్ యూఐ నాయకులు లవంగు రాకేష్ వంజరి,గుండ శ్రీధర్ కురుమ, వరుణ్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నడికొప్పు శంకర్ ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి,దుబ్బ రామస్వామి ముదిరాజ్,రామన్నగారి సంతోష్ గౌడ్,సల్ల వెంకటేష్ యాదవ్,రాము గౌడ్,కార్తీక్ రెడ్డి,పవన్,కొండల్ రెడ్డి మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు మేడ్చల్ మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## “ఫోర్స్ నైన్” సెక్యూరిటీ / కన్సల్టెన్సీ సర్వీసెస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**(కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి దుర్గారావు** ) సోమవారం 132 - జీడిమెట్ల డివిజన్ విమానపురి కాలనీలో అనిల్ జేమ్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “ఫోర్స్ 9” సెక్యూరిటీ %డ% కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యాలయాల భద్రత వంటి వాటిలో సెక్యూరిటీ సర్వీసెస్ పాత్ర ఎంతో గొప్పదని మంచి సర్వీసును అందించి ఫోర్స్ నైన్ మంచి పేరును గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, నాయకులు కుంట వేణు, నార్లకంటి శ్యామ్ సుందర్, బలరాం, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లను బీసీ ఏలకు మార్చాలి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ముదిరాజ్ లది పెద్దన్న పాత్రని ఉద్యమ సమయంలో అన్ని కులాల పాల్గొన్నా నిరంతరంగా ఉద్యమాలు చేసింది ముదిరాజ్ కులస్తులని ముదిరాజ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు అన్నారు. మా ప్రధాన డిమాండ్ ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాలకు గుర్తు చేస్తున్నామని ఇంతవరకు బీసీ ఏ మార్చలేదుని వాపోయారు. సోమవారం రోజున మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ లో ప్రజావాణి లో భాగంగా ముదిరాజ్ లను బీసీ ఏ లకు మార్చాలని జిల్లా కలెక్టర్ కు ఆయన వినతిపత్రం అందజేశారు. మా డిమాండ్ ను నేరవేర్చాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామ రెడ్డి లో బీసీ డిక్లరేషన్ లో భాగంగా ముదిరాజ్ లను బీసీ డీ నుంచి బీసీ ఏలకు మారుస్తామని చెప్పడం జరిగిందని తెలియ జేశారు. ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా చాలా వెనకబడి వున్నారని ముదిరాజ్ లకు జీవనోపాధి లేదని అందుకే ప్రధాన డిమాండ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించలని కోరారు. ఈ విషయంపై కాంగ్రెస్, బీజేపీ టిఆర్ఎస్ నాయకులు తెలియ జేశామని గుర్తు చేశారు. బీసీ ఏ లకు ముదిరాజ్ లను మారిస్తే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతుందని చెప్పారు. నిరోద్యగులకు వరం లాగా అవుతుందనిన్నారు. ముదిరాజ్ లను బీసీ ఏ లకు మార్చాలని కసాని జ్ఞాన్ శ్వర్ గత 20 సంవత్సరాల నుండి సుప్రీంకోర్టు కోర్ట్ పోరాటం చేస్తున్న రాని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముదిరాజ్ లు వివక్ష గురవుతున్నారని సరియైన ఉపాధి లేక జీవనోపాధి లేక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.2009 సంవత్సరం లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముదిరాజ్ లకు ప్రత్యేక జీవో తీసుకువచ్చారని అయన అమలు కాలేదని తెలియ జేశారు. మా ప్రధాన డిమాండ్ పై జిల్లా కలెక్టర్ కు విన్నవించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పుట్టిరాజు తో పాటు ఉప అధ్యక్షుడు బల్ రాజ్ జనరల్ సెక్రటరీ భిక్షపతి, సురేందర్, శేఖర్, అశ్విని, గణేష్ , నాగరాజు, సందీప్, సంతోష్, నాగేశ్వర్ , తదితరులు పాల్గొన్నార

## గుమ్మడిదలలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



**గుమ్మడిదల,**
**వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి మహిళా భక్తులు బోనాలు సమర్పించి పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పలారం బండి ఊరేగింపులో మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి శ్రీనివాసరెడ్డి గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోండి. ఎ. డీ.ఏ .కలాలిఅరుణ



**వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ :** ఎ డీ ఏ కలాలి అరుణ మాట్లాడుతు రైతులు
జోగిపేట డివిజన్ పరిధిలోని ఆందోల్, పుల్కల్, హత్నూర మండలాలలోని రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎ.డీ.ఏ కలాలి అరుణ మాట్లాడుతూ ..జూన్ 28 వరకు పట్టా పాస్ బుక్ లు పొందిన రైతుల తోపాటు గతంలో ఎవరైనా రైతు దరఖాస్తు చేసుకోకపోతే ఇప్పుడు చేసుకోవాలనివారు అన్నారు. రైతు బీమా కు రైతు యొక్క పుట్టిన తేదీ 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 వరకు ఉండాలని,దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫామ్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు. నామిని ఆధార్ కార్డు. జిరాక్స్ కాపీలు అవసరమని వారు అన్నారు.అందుబాటులో ఉన్న ఏ ఈ ఓ ల వద్ద దరఖాస్తులు చేసుకోవాలని, సంభందిత వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఆగస్టు 5 వతేదివరకు అవకాశం ఉందని ఎడీఏ కాలాలి అరుణ అన్నారు.

## ఎన్ టి పి సి హెూటల్ లో న్యాయవాదుల సమక్షంలో మహిళలకు జిల్లా స్థాయి న్యాయచట్టలు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం



**రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్**,పెద్దపల్లి జిల్లా(నరార్యవెుంబైల్ రాజు)స్పందన శ్రీ మైత్రిశ్రీ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకురాలు కె.శారద ఆధ్వర్యంలో స్థానిక ఎన్ టి పి సి హెూటల్ లో న్యాయవాదుల సమక్షంలో మహిళలకు జిల్లా స్థాయి న్యాయచట్టలు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా.అన్నప్రసన్న ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలు ఆరోగ్యంగా ఉండాలని పోషకాహారం తీసుకోవాలని మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని వివరించారు.అలాగే సీనియర్ న్యాయవాది కిషన్ రావు మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు చట్టాల పట్ల స్త్రీలు అవగాహన కలిగి ఉండాలని చట్టం అనేది అందరికి సమానమే అని ఎవరైనా స్త్రీలు ఇబ్బందులు సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని వారికి చట్టాలు మరియు న్యాయ సలహాలు అందించటం లో ఎల్లపుడు సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు. మరియు ఎన్టిపిసి పోలీస్ అలాగే షి టీమ్ వారు మాట్లాడుతూ మహిళలు ఏ రంగంలో ఉన్న వారి రక్షణకై పోలీస్ యంత్రాంగం అన్ని వేళలా అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రదీప్, విక్రంసింగ్, సాగర్, పోలీస్ అధికారులు ఏ.ఎస్.ఐ సయ్యద్ రహిస్, శ్రీరామ్, శ్రీనివాస్, షీ టీం అధికారులు స్నేహలత, సురేష్ అలాగే ఎన్జీవో సిబ్బంది ఎస్.కె రహమత్, ఈర్ల ప్రేమ్ కుమార్, రాజేందర్, షైనాజ్ ప్రోగ్రాం అఫిసెర్స్ సురేష్, రాజు తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



**(కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి దుర్గారావు)**
సికింద్రబాద్ లోని ఎస్ డి రోడ్డు "ఆనంద్ వుడ్ క్రాఫ్ట్స్" అనే షాప్ లో సామ్యూల్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కంపెనీ లాస్ కావడంతో మానేయడం జరిగింది... సామ్యూల్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ లక్ష రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి సామ్యూల్ కు రావలసిన గ్రాడ్యుయేట్ లక్ష రూపాయలు ఇప్పించారు... కార్మికుడు సామ్యూల్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్,జగన్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు..

## తొట్టెల ఊరేగింపుకు ఆహ్వానం



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ పట్టణంలో ఘనంగా నిర్వహించి మహంకాళి అమ్మవారి బోనాలు ఈనెల 28న బోనాల పండుగ ఏర్పాట్లు జరుగుతున్నాయి . మరుసటి రోజు 29న నిర్వహించే తొట్టెల ఊరేగింపు బజరంగ్ బలి యువసేన ఆధ్వర్యంలో పలువురి నాయకులకు కరపత్రాలతో ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో బజార్ విశ్వరాజ్ బజార్ విశ్వరాజ్. నాగరాజ్ గౌడ్. సిద్ధి రాములు గౌడ్. ఎండి ఉమర్ . అనిల్ . శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కరాటే పోటీల్లో సత్తా చాటిన తూప్రాన్ అవన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు...



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ఆదివారం రోజున హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన 1వ అంతర్జాతీయ కరాటే పోటీలలో తూప్రాన్ అవన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. అండర్-10 విభాగంలో 4వ తరగతికి చెందిన బి. జాను మరియు అండర్-8 విభాగంలో 3వ తరగతి చెందిన బి. కీర్తి బంగారు పథకాలు సాధించారు. ఈ కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ హీరో సుమన్ హాజరయ్యారు. పథకాలు సాధించిన విద్యార్థులను తూప్రాన్ అవని పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జే. నరేందర్ రెడ్డి, స్కూల్ చైర్మన్ రాజిరెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ కాశీనాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## వీరశైవ సమాజం ఇష్టం లింగపూజ కార్యక్రమం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివ పట్టణంలో వీరసేవ సమాజం చౌకి మట్టం అధ్వారంలో నిర్వహిస్తున్న సామూహిక ఇష్ట లింగా అర్చన మహోత్సవం చివరి రోజు ఆదివారం స్థానిక బసవసేవ సాధన్ ఫంక్షన్ హాల్లో పెంచాలి జగద్గురు లు డాక్టర్ చంద్రశేఖర శివచార్య ఆధ్వర్యంలోని శివ పంచాక్షరి మహా మంత్రం కోటి యజ్ఞ%శీ% ఇష్ట లింగ పూజ కార్యక్రమానికి నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కమిటీ కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ ధర్నా




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.** సంగారెడ్డి జిల్లాలో అక్రమ మద్యం ఏరులై పారుతుందని అక్రమ మద్యాన్ని అరికట్టాలని కోరుతూ సంగారెడ్డిలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ, జిల్లాలో అక్రమ మద్యమై ఏరులై పారుతున్నందున అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జిల్లా పట్టణంలో వైన్స్ లలో కూడా నకిలీ మద్యం అమ్మడం జరుగుతుందని ఎవరు పట్టించుకోవడంలేదని ఎక్సైజ్ శాఖ ఏమి చేస్తున్నట్లు అని కార్యదర్శి అనిల్ తెలిపారు. అలాగే ప్రతి విలేజ్లలో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగాయని ఆ బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరారు అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. నకిలీ మద్యమం అమ్ముతుండడంతో పలు గ్రామాల నుంచి వచ్చిన వారికి అదే మద్యమం నకిలీది సరఫరా చేస్తున్నారని వారు తెలిపారు. ఈ నకిలీ మద్యమం తాగి ప్రజలు రోగాలబరిన పడుతున్నారని జిల్లా కార్యదర్శి అనిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అందరూ పాల్గొన్నారు.

## జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు ముదిరాజ్ కులాల నిరసన



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం.** సంగారెడ్డి జిల్లా ముదిరాజు కులాలను బీసీ 'ఏ'లోకి మార్చాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం నిరసన ర్యాలీ తెలిపారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రం సమర్పించారు. డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆమెని అమలు చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వాలు కూడా మా యొక్క బిసి కులాలను ఏలోకి మారుస్తామని ఇప్పుడు వరకు ఏ గవర్నమెంట్ కూడా మాకు మార్చడం లేదని బీసీఏలో చేర్చాలని మా యొక్క డిమాండ్స్ అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చినటువంటి మాటను కచ్చితంగా నిలబెట్టుకుంటుందని మా యొక్క కోరికలు తీరుస్తుందని ఆశలతో మేము ముందుకు నడుస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు అందరూ పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవ ఆహ్వానము





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శిరిడి సాయి సేవ సేవ సంస్థాన్ గురు పౌర్ణమి పరిష్కరించుకుని సదాశివపేట నియోజకవర్గంలో సాయినాథ ఆలయాలు భక్తులతో కి టకి టలా డు తు న్నా యి సాయినాథునినామస్మ రుణాలతో ఉదయం నుంచే ఆలయానికి మార్మోగుతున్నాయి గురు పౌర్ణమి రోజున గురువు దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం నుంచి సద్గురువు సాయినాథుని ద దత్తత్రెయ స్వామి పాదాలను భక్తులు అన్నదాన స్వీకరించి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు సదాశివపేట నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో ప్రతిభ చూపిన బుడోకాయ్ విద్యార్థినీ విద్యార్థులు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్:** మొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలను కోట్లవిజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కుత్బుల్లాపూర్ లోని కామేశ్వరరావు సమక్షంలో బుడోకాయ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 60 మందివిద్యార్థిని ,విద్యార్థులు సోమవారం జరిగిన మొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో 40 మంది బంగారు పతకాలను 20 మంది సిల్వర్ పథకాలను సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు వారి ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళల చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు.




### మూడు సంవత్సరాల క్రితం ఆగిన బస్సు పున: ప్రారంభించిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీం భరత్




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** సోమవారం రోజు తంగెడ్ పల్లీ టూ శంకర్ పల్లీ వయా. మణికట్టు సంకెపల్లి, అంతప్ప గూడెం, పర్వేద గ్రామాల్లో మూడు సంవత్సరాల క్రితం ఆగిపోయినట్టి ఆర్టీసీ బస్ సర్వీస్ సౌకర్యం మన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీం భరత్ సహకారంతో పున: ప్రారంభించారు. ఆర్టిసి బస్ ని ప్రారంభించి టిక్కెట్టు తీసుకుని ఆయా గ్రామాల్లో బస్సులో ప్రయాణం చేసి మరియు గ్రామాల నుండి బస్సులో భారీ సంఖ్యలో ఎక్కిన స్త్రీలకు మహాలక్ష్మి టికెట్లు ఇప్పించారు..... అనంతరం ఆ యా గ్రామ ప్రజలకు అందరికి ఆర్ టీ సి సిబ్బందికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కి లాభం చేకూరేల సహకరించాలని కోరారు... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు చింపుల సత్య నారాయణ రెడ్డి, చేవెళ్ళ సర్పంచ్ ఆగి రెడ్డి, డీవీఆర్, నేషనల్ నాయకులు షేర్ అనంత రెడ్డి గారు, శంకర్పల్లి మండలం మరియు మున్సిపల్ నాయకులు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు. మున్సిపల్ కౌన్సిలర్లు. యువజన కాంగ్రెస్ నాయకులు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి గ్రామం లోని ప్రజలు పాండు యాదవ్, శ్రీశైలం, మల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, గయాస్ శ్రీకాంత్ రెడ్డి, అరుణ్ యాదవ్, సల్మాన్ ఖాన్, మైపాల్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్, పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....

## సంగారెడ్డి కలెక్టరేట్ ముందు ఆశ వర్కర్ల ధర్నా



**సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నెలకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు, జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని కోరారు, ధర్నాలో సహాయ కార్యదర్శి యాదగిరి ఆశా వర్కర్లు పాల్గొన్నారు. గత ప్రభుత్వం కూడా ఇన్ని రోజుల నుంచి పది సంవత్సరాల నుంచి జీతాలు పెంచుతామని ఒక్క రూపాయి కూడా పెంచలేదని జిల్లా కార్యదర్శి సాయిలు తెలిపారు. ప్రభుత్వాలు మారిన మా యొక్క బతుకులు మారడం లేవని ఆశ వర్కర్లు వ్యక్తం చేశారు. మా యొక్క కోరికలు తీరేవరకు మేము ధర్నాలు రాస్తారోకోలు చేస్తూనే ఉంటామని జిల్లా కార్యదర్శి సాయిలు తెలిపారు. నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరగడంతో కార్మికులకు ఏం మిగలడం లేదని అప్పుల పాలే అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆఫీస్ ముందు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన ఏమి లాభం లేకుండా పోతుందని మేము ధర్నాకు పూనుకున్నామని ఆయన తెలిపారు. ఇకనైనా తెలంగాణ గవర్నమెంట్ ఆశా వర్కర్లను పట్టించుకోని తమ డిమాండ్స్ ను ఒప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సంగారెడ్డి ప్రజావాణిలో 62 ఫిర్యాదులు



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.** సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి అదనం కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 62 మంది తమ వినతిపొత్రాలను సమర్పించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ వారం వచ్చినాయి ఆవారము ఫిర్యాదులను స్వీకరించి ఒకటో పరిష్కరించే బాధ్యత తమపై ఉంటుందని అందరికీ వివరించారు. ఏ ఒక్క ఫైల్ కూడా పెండింగ్లో పెట్టరాదని తగిన సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆమె సూచించారు.

## వనదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:** ఆషాడమాసం మూడో ఆదివారాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారిని వివిధ రకాల ఫలలతో పలాంబరిగా అమ్మవారు భక్తులకు దర్శనమి స్తున్నారు... ఆలయ అర్చకులు పార్థివ శర్మ అమ్మవారిని వివిధ రకాల ఫలాలతో విశేషాలంకరణ చేశా రు...ఆలయ అర్చకులుతెల్లవా ర ు జా మ ు న అ మ్మ వా రి కి అభిషేకం, సహస్రనామార్చన కుంకు మార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు...ఆలయం గర్భగుడి ముందు ఉన్న మంజీరా నది పాయలో తెల్లవారుజాము నుంచి భక్తులు నదీ స్నానమాచరించి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు.. ఆషాడ మాసంలో ఐదు ఆదివారాలలో ఐదు ప్రత్యేకతలతో అమ్మవారిని విశేషా అలంకరణ చేసి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని అందులో భాగంగా మొదటి ఆదివారం శాకాంబరిగా, రెండు ఆదివారం లక్ష గాజులతో అమ్మవారి భక్తులకు దర్శనం ఇవ్వగా... మూడో ఆదివారం పలాంబరిగా అమ్మవారు భక్తులకుదర్శనమిస్తున్నారు...తెల్లవారుజాము నుంచి అమ్మవారి దర్శనం కోసం ఏడుపాయలలో భక్తుల రద్దీ నెలకొంది..ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ చైర్మన్, బాల గౌడ్ ఈవో అన్ని ఏర్పాట్లు చేశారు..

## సేక్రెట్ హాట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,**పెద్దపల్లి జిల్లా(సూర్యమొబైల్ రాజు)సోమవారం రోజు హైదరాబాద్ లోని ప్రైవేట్ రిసార్ట్ లో సీక్రెట్ హాట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 1987-1988 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారుదాదాపుగా 36 సంవత్సరాలు తర్వాత రోజున ఒక ప్రైవేట్ రిసార్ట్ లో కలుసుకోవడం జరిగింది ఈ ఆత్మీయ సమ్మేళనంలో వారి చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో సుమారు25 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీనివాస్, అజయ్, నాగపురి రమేష్, మమత, నీరజ, ఉమా, అన్నులత, విజయ, కళ్యాణి, ఆసరా, మనోహర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, శశి, విజయకిరణ్, నరేందర్ రెడ్డి, జాకీర్, అలీ,తదితరులు పాల్గొన్నారు.

## మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్ అందజేసిన అసం పల్లి లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్



**రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,**పెద్దపల్లి జిల్లా(సూర్యమొబైల్ రాజు)దైవ సమానులైన పిల్లలకు సహాయం చేయడం దైవకార్యంతో సమానమని రామగుండం ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య అన్నారు.రామగుండం కార్పొరేషన్ రెండవ డివిజన్ ఎన్టీపీసీ %ఖాఖ% రామయ్య కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలోనీ విద్యార్థిని, విద్యార్థులకు అసంపెల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్(వాసు) సహకారంతో, సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య హాజరై విద్యార్థిని,విద్యార్థులకు బుక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులైన వీరికి సహాయం చేయాలన్న ఆలోచన వచ్చిన ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ లు దన్యులని అన్నారు. మట్టిలో మాణిక్యాలైన పేద విద్యార్థుల నుండే భవిష్యత్తు తరాల ఆశాకిరణాలు పుట్టుకొస్తారని %వీజూ% తెలిపారు. అందివచ్చిన ఆవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు మంచి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వసుంధర, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు సంధ్య , వాణి, ప్రశాంత్, పావని ,జుల రవి,చిగురు మోహన్ తదితరులు పాల్గొన్నారు..

## నూతన ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** స్థానిక మెదక్ పట్టణం లోని పిల్లకొట్యల్ లో ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య కళాశాల క్షుణ్ణంగా పరిశీలించి మెడికల్ సూపర్నెంట్ కు తగు ఆదేశాలు జారీ చేస్తూ వైద్య కళాశాలకు డాక్టర్లు సిబ్బందిని నియమించుకోవడం కొరకు నోటిఫికేషన్ విడుదల చేసి తద్వారా చర్యలు చేపట్టాలని వైద్య కళాశాల బిల్డింగ్ యాజమాన్యం వైద్య కళాశాలలో వసతులు పూర్తిచేసి ఉపయోగం లోకి తీసుకురావాలని ఆదేశించారుహెల్త్ సెక్రెటరీ సమావేశంలో మెడికల్ కళాశాల ఏర్పాటుపై చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందని మెడికల్ కళాశాలకు అనుమతులు వచ్చేవరకు అప్పటివరకు అన్ని సౌకర్యాలు కల్పించి డాక్టర్లు సిబ్బందిని నియమించి విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్, సూపరిండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మల్కాజ్ గిరి లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజ్ గిరి :**ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మల్కాజ్ గిరి తహశీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులు వివాహం చేయడానికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కళ్యాణ లక్ష్మీ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నిధులు ఉన్న నిర్మాణంలో నిర్లక్ష్యం

### – 3కోట్లతో చేపడుతున్న కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్....



**వాస్తవ తెలంగాణ, మెదక్ న్యూస్ ప్రతినిధి,ఆంజనేయులు:**
మున్సిపల్ కు ఆదాయం రావాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో పట్టణ ప్రగతి, 15వ ఆర్థిక సంఘం ఎల్ ఎస్ ఆర్ నిధులు రూ. మూడు కోట్లతో చేపడుతున్న కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా కాంట్రాక్టర్ పనులను నిర్వహిస్తున్నాడు. దీంతో నిర్మాణం చేపట్టి నెలలు గడుస్తున్న ఇప్పటికి పనులు పూర్తి కాలేదు. దీంతో మున్సిపల్ కు ప్రతి నెల వచ్చే అద్దె సుమారు నాలుగు నుంచి ఐదు లక్షలు నష్టపోతుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**13మంది నుంచి రూ.16 లక్షలు వసూలు...**
మెదక్ పట్టణంలో అత్యంత రద్దీ ప్రాంతమైన రాందాస్ చౌరస్తాలో వాణిజ్య దుకాణ సముదాయాన్ని నిర్మించాలని మెదక్ పాలకవర్గం సభ్యులు 2009లో తీర్మానం చేశారు. అందుకు అనుగుణంగా సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు రెండు అంతస్తులలో మొత్తం 22 దుకాణాలు నిర్మించాలని ప్రణాళిక రూపొందించారు. నిర్మాణంకు కావాల్సిన నిధుల సేకరణలో భాగంగా 2009లో 17 దుకాణాలకు గుడ్విల్ ప్రతిపాదికన టెండర్ నిర్వహించగా 13 మంది పాల్గొన్నారు. దుకాణాలకు నిర్వహించిన వేళలో 25% వాటా కింద లబ్ధిదారుల నుంచి 16 లక్షల 64 వేల 450 రూపాయలను వసూలు చేశారు. వారికి దుకాణాలకు నెంబర్ కేటాయించి పదిహేను ఏండ్లు అవుతున్న ఇంతవరకు నిర్మాణాలను పూర్తి చేయడం లేదు. వారికి అప్పగించలేదు.

**– నిర్రక్షానికి మారుపేరు ఆ కాంట్రాక్టర్...**
– ప్రస్తుతం రాందాస్ చౌరస్తాలో చేపట్టిన వాణిజ్య దుకాణాల భవన నిర్మాణమును హైదరాబాద్కు చెందిన ఒక ప్రైవేట్ సంస్థ నిర్మాణం పనులను 2022 ప్రారంభించింది. ఆ నిర్మాణ పనులను 12 నెలల్లో పూర్తి చేసి మున్సిపల్ కు అప్పగించాల్సి ఉన్న ఇంతవరకు సెల్లార్ స్థాయిలోనే పనులను నిలిపివేసింది. ఇదే కంపెనీ గతంలో పట్టణంలో రూ. 60 కోట్లతో చేపట్టిన మిషన్ భగీరథ పనులను దక్కించుకొని సకాలంలో చేయకపోగా కొన్ని పనులను అసంపూర్తిగానే ఉంచింది. చేసిన పనుల్లో సైతం నాణ్యత లోపించడంతో తరచూ లీకేజీ అవుతున్నాయి. వాటి మరమ్మత్తుల కోసం మున్సిపల్ ప్రతినెల లక్ష రూపాయల వరకు ఖర్చు చేస్తుంది. దుకాణ నిర్మాణ పనులు ఈ కంపెనీ చేపడుతుందని కౌన్సిల్ సమావేశంలో చర్చించగా మరల అతనికి ఎందుకు ఇచ్చారని కొందరూ కౌన్సిలర్లు అప్పట్లో అసహనం వ్యక్తం చేశారు. అయిన పట్టించుకోకుండా కమిషనర్ జానకిరామ్ సాగర్ పుర అధ్యక్షులు చంద్రపాల్ ఆ సంస్థకి అప్పగించారు. అయినా సకాలంలో ఈ భవనాన్ని కూడా పూర్తి చేయలేకపోయాడు. ఈ విషయంపై గత నెల 29వ తేదీన జరిగిన మున్సిపల్ సర్వసభ సమావేశంలో కౌన్సిలర్లు డి ఈ మహేశ్, కమిషనర్, పుర చంద్రపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పనులు వెంటనే పూర్తి చేయాలని, లేకపోతే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంగా పనులు చేస్తున్నప్పటికీ పట్టణంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణం సైతం ఈ కంపెనీకి అప్పగించగా ప్రస్తుతం ఆ పనులు కూడా నిలిపివేశారు. నాణ్యత లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయని వ్యక్తికే మరలా పనులు అప్పగించడం పై పట్టణ ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.15 ఏళు

**గా నిర్లక్ష్యం పెరిగిన నిర్మాణ వ్యాయం.....**
దుకాణ సముదాయం నిర్మిస్తామని 2009లో టెండర్ నుంచి లబ్ధిదారుల నుంచి డబ్బులు సైతం వసూలు చేసి ఇంతవరకు పనులను ప్రారంభించకపోవడంతో నిర్మాణ వ్యయం పెరిగింది. అప్పుడు జి ప్లస్ టు తో కలిపి మొత్తం 22 దుకాణాల నిర్మాణాలకు సుమారు కోటి రూపాయలు ఖర్చవుతుందనీ అంచనా వేశారు. డబ్బులు వసూలు చేసి నిర్మించక పోవడంతో లబ్ధిదారులు కోర్టును ఆశ్రయించడంతో ఇప్పటి పాలకవర్గం నిర్మాణాన్ని ప్రారంభించింది. గతంలో ఉన్న ప్రణాళిక కాకుండా సెల్లార్ జి ప్లస్ టు లో మొత్తం 19 దుకాణాలతో పాటు ఒక ఆఫీస్ కు మూడు కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించారు. నిర్మాణం చేపడతామని డబ్బులు వసూలు చేసి ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలు మాత్రం సంబందిత పాలకవర్గం సభ్యులు, అధికారులు చెప్పడం లేదు. దీంతో ఆ దుకాణాల ద్వారా వచ్చే ఆదాయం సుమారు ప్రతినెల 4 నుంచి 5 లక్షలు వరకు మున్సిపల్ కోల్పోవాల్సి వస్తుంది. దీనికి తోడు అప్పటితో పోల్చుకుంటే ఇప్పుడు నిర్మాణ వ్యయం సైతం రెండింతలు కంటే ఎక్కువ పెరిగింది. ప్రస్తుతం ఆ ప్రదేశంలో బహిరంగ మార్కెట్లో ఒక్కొక్క దుకాణానికి నెలకు 20 నుంచి 40 వేల వరకు అద్దె వస్తుంది ఎంత ఆలస్యం చేస్తే అంత ఆదాయాన్ని మున్సిపల్ కోల్పోవాల్సి వస్తుంది. కావున ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేశారని ప్రజలు కోరుతున్నారు.

## శామీర్ పేట్ మండల పరిషత్ కార్యాలయంలో పలువురు సిబ్బంది బదిలీ

**శామీర్ పేట్ :**బదిలీ పై వెళ్లిన వారికి వీడ్కోలు పలికిన తోటి సిబ్బంద మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు సిబ్బంది బదిలీపై వెళ్ళారు. ఇక్కడి కార్యాలయంలో సూపరింటెండ్ గా పనిచేస్తున్న ఎం. సంపత్ కుమార్ కీసర మండలానికి బదిలీపై వెళ్ళారు. అదేవిధంగా పనిచేస్తున్న టైపిస్ట్ గా పనిచేస్తున్న రంగా దేవి మేడ్చల్ కు బదిలీ అయ్యారు. అనంతరం బదిలీపై వెళ్లిన వారికి తోటి సిబ్బంది వీడ్కోలు పలికారు. ఉద్యోగులకు బదిలీలు అనేవి సాధరణమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

## సిబ్బంది తమ యొక్క బదిలీలను నిలిపివేయాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో కలిసిన ఆలయ ఉద్యోగులు

**యాదగిరిగుట్ట:** తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది తమ యొక్క బదిలీలను నిలిపివేయాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో కలిసిన ఆలయ ఉద్యోగులు. ఈ సందర్భంగా విప్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో సత్కరించి ముఖ్యమంత్రితో మాట్లాడి తమ యొక్క బదిలీలను నిలుపు చేయవలసిందిగా ఉద్యోగ సంఘాల తరపున కోరారు సంఘం అధ్యక్షుడు గజవెల్లి రమేష్. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఆలయ సిబ్బంది సురేందర్ రెడ్డి, రాజన్ బాబు జూసెట్టి కృష్ణ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా:** గోదావరి పుష్కర ఘాట్ ల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాణహిత, గోదావరి నదులుమేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ 85 గేట్లు ఎత్తి 8,68,850 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల.ఇన్ ఫ్లో ఔట్ ఫ్లో 8,68,850క్యూసెక్కులులక్ష్మీ బ్యారేజ్ పూర్తిస్థాయి నీటినిలువ సామర్థ్యం 16.17 టీఎంసిలుజయశంకర్ భూపాలపల్లి జిల్లాకాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులుగోదావరి పుష్కర ఘాట్ ల వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాణహిత, గోదావరి నదులుమేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ 85 గేట్లు ఎత్తి 8,68,850 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల.ఇన్ ఫ్లో ఔట్ ఫ్లో 8,68,850క్యూసెక్కులు
లక్ష్మీ బ్యారేజ్ పూర్తిస్థాయి నీటినిలువ సామర్థ్యం 16.17 టీఎంసిలు

## విస్తారంగా వర్షాలు

**వరంగల్ :** వరంగల్ జిల్లాలో నిన్నటి నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వరంగల్ నగరానికి వాతావరణ శాఖ భారీ వర్ష సూచన చేసింది. . వర్షాల్లో నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసింది. ఏదైనా సమస్య ఉన్న వాళ్లు వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3434, మొబైల్ నంబర్ 9154252936 కు సంప్రందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు.అదేవిధంగాజిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని వర్షాల సంభందిత సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980, 9701999645 9701999676 మొబైల్ నంబర్లకు సంప్రదించాలని నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్వినీ తానాజీ కోఖేడే కోరారు.

## ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంపీడీవోకి వినతి పత్రం అందజేశారు

. **కుందుర్పి** గత ఎన్నో ఏళ్లుగా మాదిగ జాతి పెద్దలు, యువకులు చెప్పులు మరియు డప్పు కళాకారులు, కుల వృత్తులతో , జీవనం చేయుచున్నారుమాదిగ జాతి, ఆర్థిక స్థితిగతులను చూసి గత ప్రభుత్వం, మా దళిత మాదిగ జాతికి, గత ప్రభుత్వం డప్పు, మరియు చర్మ కళాకారుల కు ప్రత్యేకంగా పెన్షన్, ఏర్పాటు చేయడం జరిగింది. అర్హులైన మాదిగ జాతి లబ్ధిదారులందరూ అప్లై చేసుకుని ఆ వచ్చిన డబ్బుతో కుటుంబ జీవనం సాగిస్తున్నారు, కానీ కొత్తగా ఏర్పాటు అయిన ఈ ప్రభుత్వంలో కొంతమంది పాలకులు డప్పు మరియు చర్మ కళాకారులను, పెన్షన్ తీసివేస్తామని కొంతమంది అధికార పార్టీ నాయకులు, మండలంలోని వివిధ గ్రామాలలో దళిత జాతి మాదిగ బిడ్డలను, భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి, కావున అధికార పార్టీ నాయకుల వత్తుళ్లకు, భయపడి ప్రభుత్వ అధికారులు, దళితుల డప్పు మరియు చర్మ కళాకారుల పెన్షన్లను తొలగించడం లాంటివి ప్రయత్నించిన లేదా తొలగించిన, వీటిలో ఏ ఒక్కటి చేసిన, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలతో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని,ఉద్యమలు,నిర్వహిస్తామని,హెచ్చరిస్తున్నాము,

## ఎస్ వి యు నూతన రిజిస్ట్రార్ కు సన్మానం!

**తిరుపతి,జూలై 22** సోమవారం స్థానిక బైరాగి పట్టెడ లోని రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ (రిమ్స్) ఎంబీఏ,ఎంసీఏ,ఎంఎస్ సి (కంప్యూటర్ సైన్సెస్) కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే.జయప్రకాష్ రెడ్డి,అధ్యాపకులు ఎస్ వి యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన భూపతి నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు.

## తిరుపతిలో గంజాయిని అరికట్టండి!

### –జిల్లా ఎస్పీకి కిరణ్ రాయల్ విజ్ఞప్తి

**తిరుపతి,జూలై 22** తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలను అరికట్టాలని తిరుపతి జిల్లా నూతన ఎస్పి సుబ్బారాయుడుకు జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయం నందు ఎస్పీని కిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నగరంలో శాంతి పద్ధతులను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు సుమన్, బాబు,కిషోర్,మనోజ్, ఆది,షరీఫ్,శ్రీనివాసులు, హరి పాల్గొన్నారు.

## రాజకీయ వేధింపులపై రాష్ట్రవ్యాప్త ఉద్యమం!

### –సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి

**తిరుపతి,జూలై 22** తిరుపతి జిల్లాలోని 34 మండలాల్లో చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు రోజు రోజుకు తీవ్రతరం అయ్యాయని అధికార టిడిపి నాయకులు గ్రామస్థాయి నుంచి ఈ వేధింపులకు పాల్పడుతూ మహిళలన్న విచక్షణ కూడా మరచిపోయి వ్యవహరిస్తున్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆరోపించారు. రాజకీయ వేదింపులకు పరిష్కారాన్ని జిల్లా కలెక్టర్ చూపాలని దీనిపై ఓ ప్రకటన చేయాలని కందారపు మురళి డిమాండ్ చేశారు.స్థానిక చోట,మోటా నాయకులు అధికార పార్టీ పేరు చెప్పి అలజడికి కారణం అవుతున్నారని విమర్శించారు.వైసీపీ అధికారంలో ఉండగా తమ మాట చెల్లుబాటు కాలేదని, ప్రస్తుతం తమ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తాము చెప్పిందే సాగాలని, రాజీనామాలు చేయాల్సిందే

# తెలుగు రాష్ట్రాల్లో పొంగుతున్న వాగులు

**- గోదావరికి ఉధృంతగా వరదనీరు - పరీవాహకాల్లోని ప్రాజెక్టుల్లో జలకళ**

**- శ్రీశైలానికి ఉరకలెత్తుతున్న కృష్ణా ప్రవాహం - గోదావరి వరదపై మంత్రి పొంగులేటి సమీక్ష**

**విజయవాడ/హైదరాబాద్,జూలై22:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధాన నదులు కృష్ణా, గోదావరులు పొంగుతున్నాయి. ప్రధానంగా గోదావరికి వరద పోటెత్తుతోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గత మూడు రోజులుగా ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరుల నుంచి వరద వచ్చి చేరుతోంది. తెలంగాణలోని గోదావరి పరీవాహకం లోనూ భారీ వర్షాలు పడుతుండటంతో కిన్నెరసాని, ముర్రేడు, కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ-అన్నారం బ్యారేజీల మధ్య వాగుల నుంచి పెద్దఎత్తున వరద వచ్చి గోదావరి నదిలో కలుస్తోంది. దీంతో ప్రవాహం పెరుగుతోంది.

మేడిగడ్డ వద్ద 5.52 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. అన్నారం బ్యారేజీకి 16,850 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడంతో 66 గేట్లు ఎత్తి అదేస్థాయిలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇంద్రావతి కలిసిన అనంతరం సమ్మక్క బ్యారేజీ వద్ద 8.23 లక్షల క్యూసెక్కులు, దుమ్ముగూడెం సీతమ్మసాగర్ ఆనకట్ట వద్ద 9.01 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి(43 అడుగులు)ని నది దాటింది. నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గక పోవడంతో మరికొంత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో శ్రీరామసాగర్ జలాశయంలోకి ఎగువ నుంచి 18,518 క్యూసెక్కుల వరద చేరుతోంది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి జలాశయంలో ఆదివారం ఉదయం నాలుగు వరద గేట్లు ఎత్తారు. మధ్యాహ్నానికి వరద తగ్గడంతో ఒక గేటు మూసేసి మూడు గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నారు. కృష్ణా నదిలో ఎగువన వరద పెరుగుతోంది. కర్ణాటకలో ఆలమట్టి, నారాయణ పూర్ జలాశయాల కింద అప్రమత్తత ప్రకటించారు. ఆదివారం సాయంత్రానికి ఎగువ నుంచి భారీ ప్రవాహాలు వస్తుండటంతో ఆలమట్టి నుంచి దిగువకు 1.50 లక్షల క్యూసెక్కుల నీటి విడుదలను ప్రారంభించారు. ఇది మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు కర్ణాటక జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. నారాయణపూర్ నుంచి 25 గేట్లు తెరిచి 1.45 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. దీంతో జూరాలకు వరద పెరిగింది. ప్రాజెక్టు 22 గేట్లను తెరిచారు. శ్రీశైలం జలాశయం వద్ద 96 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది పరీవాహకంలోని లోతట్టు ప్రాంతాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని పరీవాహక జిల్లాల కలెక్టర్లను రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. వరద పరిస్థితులపై ఆదివారం హైదరాబాద్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నదులు, వాగుల ప్రవాహాలతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి.. సమన్వయం చేయాలని కోరారు. రెస్క్యూ బృందాలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాల సాయాన్ని తీసుకోవాలని సూచించారు.

# భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం

**- పలు గ్రామాల రాకపోలకు అంతరాయం - సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం**

**హైదరాబాద్,జూలై22:** రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలు తడిసిముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతు న్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అనేకప్రాంతాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. పంటలు నీటమునిగాయి. భారీ వర్షాలకు గోదావరి, కృష్ణా నదుల పరీవాహకాల్లోని ప్రాజెక్టులకు ప్రవాహం పెరిగింది. వరద పరిస్థితులపై రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో 14 సెం.మీ. వర్షం కురిసింది. గోదావరి ఉగ్రరూపం దాల్చి.. భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చింది. దీంతో కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఈ సీజన్‌లో తొలిసారిగా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన పశువుల కాపరి పంతంగి లక్ష్మయ్య(55) ఆదివారం భారీ వర్షానికి తడిసి.. చలి తీవ్రతకు మృతి చెందారని స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం బొప్పరికుంటకు చెందిన టేకం లక్ష్మణ్(22) గంగాపూర్ సమీపంలోని వంకతుమ్మ వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం దాటుతున్న సమయంలో నీటి ప్రవాహంలో పడి గల్లంతయ్యారు. మరోవైపు వర్షంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. పలుచోట్ల ములుగు జిల్లా వాజేడు మండలంలో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిపై గోదావరి వరదసోమ, మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా సోమవారం ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. ఒడిశా-ఛత్తీస్‌గఢ్ మధ్య అల్పపీడనం కేంద్రీకృతమైందని వెల్లడించింది. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు చిన్న చిన్న వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని చర్ల మండలంలో ఈత వాగు ప్రవాహంతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లిలకు మండల కేంద్రమైన చర్లతో సంబంధాలు తెగిపోయాయి. ఇదే జిల్లా దుమ్ముగూడెం మండలంలో సీతవాగు, గుబ్బల మంగి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తెలంగాణ నుంచి ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లే ప్రధాన రహదారిపై చట్టి వద్ద వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని జాతీయ రహదారిపై గోదావరి వరద పోటుతో నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. వాహనదారులను పోలీసులు అనుమతించడం లేదు. ప్రభుత్వ ఆదేశాలతో వాగుల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్నారు. ప్రమాదకరంగా ఉన్న ప్రవాహాలను దాటనివ్వడం లేదు. భద్రాచలం నుంచి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరుకు వెళ్లే ప్రధాన రహదారిపై వరద పోటెత్తడంతో ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ములుగు జిల్లాలో దాదాపు 20 గ్రామాలకు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వాజేడు మండలం టేకుపల్లి వద్ద 163వ జాతీయ రహదారిపైకి గోదావరి వరద వచ్చి చేరడంతో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పేరూరు వద్ద సాయంత్రం 5 గంటల వరకు గోదావరి 15.83 మీటర్లతో ప్రవహిస్తోంది. ఏటూరునాగారం మండలంలో గోదావరి నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరికకు దగ్గరలో ఉంది. పేరూరు-చంద్రుపట్ల గ్రామాల మధ్య మరివాగు, వాజేడు- గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్య కొంగాల వాగు ఉప్పొంగుతున్నాయి. కలిపాక, సీతారాంపురం, ముత్తారం పరిధిలోని వాగుల్లో భారీగా వరదతో ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. జంపన్న వాగుకు వరద పోటెత్తు తోంది. భూపాలపల్లి జిల్లాలో వరదల కారణంగా 15 గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. గోరికొత్తపల్లి మండలం సుల్తాన్‌పూర్ సమీపంలోని వాగుపై నిర్మిస్తున్న వంతెన బైపాస్ రోడ్డు వరద ధాటికి కొట్టుకుపోయింది. టేకుమట్ల మండలంలోని మానేరు, చలివాగు పొంగుతుండడంతో సమీపంలోని గ్రామాలతో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు రవాణా స్తంభించింది. మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గూడూరు, బయ్యారం మండలాల్లో వాగులు పొంగుతుండడంతో 5 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని కొత్తవాడ(పద్మశాలి) కాలనీ వరదతో ముంపునకు గురైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులోని పెన్‌గంగా నది జోరుగా ప్రవహిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలోని కుంటాల, పొచ్చర జలపాతాలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పర్యాటకుల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. సింగరేణి బొగ్గు గనుల్లో.. ప్రధానంగా ఉపరితల గనుల్లో ఉత్పత్తికి ఆటంకం కలిగింది. సాధారణ రోజుల్లో సింగరేణి 2.1 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తుంది. గత మూడు రోజులుగా రోజువారీ ఉత్పత్తి 90 వేల టన్నులు సాధించడం గగనంగా మారింది.

# భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతం

**- రెండో ప్రమాద హెచ్చరిక చేరువలో ప్రవాహం - సహాయక చర్యలకు సిద్ధంగా అధికార యంత్రాంగం**

**భద్రాచలం,జూలై22** భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ఉరుకులు పెడుతున్నది. సోమవారం ఉదయం 46.80 అడుగులకు చేరింది. మరో రెండు అడుగులు దాటితే రెండో ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఆదివారం రాత్రి భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం 44 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేసిన విషయం తెలిసిందే.

అయితే ఎగువన ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నది ఉగ్రరూపం దాల్చింది. సోమవారం నదీ ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు వెల్లడించారు. అదేవిధంగా ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదారమ్మ మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్నది. మొదటి ప్రమాద హెచ్చరిక 14.830 మీటర్లు కాగా, ప్రస్తుతం 15.130 మీటర్లు వుంది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రతగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. భద్రాద్రి జిల్లాలో ఉన్న రెండు ప్రాజెక్టులకు వరద నీరు చేరింది. కిన్నెరసానిలో 16 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదలిపెట్టారు. 407 అడుగుల నీటి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 403.30 అడుగులు నీటిమట్టం ఉంది. సాయంత్రానికి ఆరు గేట్లు ఎత్తివేశారు.

చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులో మొత్తం 25 గేట్లను ఎత్తి 92,121 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. గోదావరి వరద ప్రభావం వల్ల అక్కడ ఈతవాగు పొంగడంతో గుంపల్లి చర్ల గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. పర్ణశాలలో సీతవాగు పొంగి ప్రవహిస్తోంది. దుమ్ముగూడెం మండలంలో గుబ్బలమంగి ప్రాజెక్టులో భారీగా వరదనీరు చేరడంతో సున్నంబట్టి, కాశీనగరం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో అధికారులు అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. భద్రాచలం వద్ద గోదావరి వరద 73 అడుగుల స్థాయిని తాకితే పరీవాహక ప్రాంతాల్లో 109 గ్రామాలు, భద్రాచలం పట్టణం ముంపునకు గురవుతాయని నీటిపారుదలశాఖ ప్రకటించింది. 48 అడుగుల స్థాయి నుంచే పలు గ్రామాలకు ముప్పు మొదలవుతుందని సూచించింది. 48 అడుగుల స్థాయి నుంచే పలు గ్రామాలకు ముప్పు మొదలవుతుందని సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఏ మట్టం స్థాయిలో ఏ గ్రామం ప్రభావితమ వుతుందనే వివరాలను నీటిపారుదలశాఖ పోర్టల్లో ఉంచినట్లు ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ తెలిపారు. గోదావరి, కృష్ణా పరీవాహకాల్లోని ప్రాజెక్టుల వద్ద ఇంజినీర్లను అప్రమత్తం చేశామ న్నారు. అశ్వారావుపేట మండలంలో వరదలకు కొట్టుకుపోయిన పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణ విషయంలో అలసత్వం వహించిన ఇంజినీర్లపై చర్యలకు నీటిపారుదలశాఖ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కొత్తగూడెం సర్కిల్ సీఈ శ్రీనివాసరెడ్డి పంపించిన నివేదిక ప్రకారం ఈఈ, డీఈఈ, ఏఈఈలపై చర్యలకు ఈఎన్సీ అనిల్‌కుమార్ ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఒకటి రెండు రోజుల్లో క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

# ప్లకార్డులతో అసెంబ్లీలోకి ప్రవేశించే యత్నం

**- జగన్‌ను అడ్డుకున్న పోలీసులు - పోలీసులపై వేలెత్తి చూపుతూ జగన్ ఆగ్రహం**

**అమరావతి,జూలై22:** ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైకాపా ఎమ్మెల్యేలు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. సమావేశాలకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు నలుపు కండువాలతో వస్తుండగా.. లోపలికి అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నారు. దీనిపై వైకాపా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జగన్ అభ్యంతరం తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శించవద్దని చెప్పడంపై మండిపడ్డారు. పేపర్లు గుంజుకుని చింపేసే అధికారం పోలీసులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని.. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని వ్యాఖ్యానించారు. పోలీసులపై వేలు చూపుతూ హెచ్చరించారు. పోలీసు అధికారి మధుసూదన రావును ఉద్దేశిస్తూ మధుసూదనరావు.. గుర్తు పెట్టుకో..



ఎల్లకాలం ఇలాగే ఉండదని హెచ్చరించారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. నీ టోపీపై ఉన్న సింహాలకు అర్థమేంటో తెలుసా? అధికారంలో ఉన్నవారికి సెల్యూట్ కొట్టడం కాదు.. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మీరున్నారు' అని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పోలీసులు, వైకాపా ఎమ్మెల్యేల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మారే సూచనలు అసలు కనిపించడమే లేదు. చివరకు పోలీసులతో కూడా గొడవ పడుతున్నారు. అసెంబ్లీ లోపలికి వైఎస్ జగన్ కారును అనుమతించేందుకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సాధారణంగా ఎమ్మెల్యేలు అసెంబ్లీ 4 వ నంబరు గేటు బయట దిగి లోపలికి వెళ్లేలా నిబంధనలు ఉన్నాయి. ప్రతిపక్ష హోదా లేకున్నా అసెంబ్లీ లోపలికి జగన్ వాహనం తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది. వైసీపీ శాసన సభపక్ష విన్నపం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# స్మిత వ్యాఖ్యలపై దుమారం

**వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్**

**దివ్యాంగులను అవమానించారని ఆగ్రహం**

**హైదరాబాద్,జూలై22:** సివిల్స్‌లో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేగుతోంది. స్మిత వ్యాఖ్యలను పలువురు తీవ్రంగా తప్పుబడుతున్నారు. తాజాగా... ప్రముఖ మోటివేటర్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత స్పందిస్తూ స్మితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగవైకల్యం ఉన్నవారి గురించి మాట్లాడటానికి స్మిత సబర్వాల్‌కు ఉన్న అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జ్యుడిషియరీ, పార్లమెంటరీ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు ఫీల్డ్‌లో పరిగెత్తుతూ స్మిత సబర్వాల్ ఎంతకాలం పనిచేశారని నిలదీశారు. వివక్షకు గురవుతున్న వికలాంగులను స్మిత సబర్వాల్ మాటలు మరింత కుంగదీశాయన్నారు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మొదట అపాయింట్‌మెంట్ వికలాంగురాలికి ఇచ్చారని గుర్తు చేశారు. స్మిత తన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారా? లేక ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నారా అనేది తెల్చాలన్నారు. కోడ్ ఆఫ్ కండెక్ట్, సివిల్ సర్వెంట్ క్రమశిక్షణ రాహిత్యం కింద స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగవైకల్యం ఉన్న జై పాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంటరీ సాధించారని తెలిపారు. స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలి అని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. 'ఇప్పటికైనా సివిల్స్ పరీక్ష రాస్తాను.. నాకన్నా ఎక్కువ మార్కులు సాధించమని స్మిత సబర్వాల్' సవాల్ విసిరారు. స్టీఫెన్ హాకింగ్, సుదా చంద్రన్ వంటి మేధావులు అంగవైకల్యం జయించారన్నారు. కేసీఆర్ హయాంలో పదేళ్ల పాటు సీఎంవోలో పనిచేసి కనీసం అడ్మినిస్ట్రేషన్‌పైన అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకారమన్నారు. అంగవైకల్యంతో పద్మశ్రీ, పద్మ భూషన్ అవార్డులు తీసుకున్నవారు ఉన్నారన్నారు. 24 గంటల్లో స్మిత సభర్వాల్ తన మాటలు వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. రేపటిలోగా ప్రభుత్వం ఈ అంశంపైన స్పందించకపోతే టాంక్ బండ్‌పైన నిరసన తెలియజేస్తామని బాలలత స్పష్టం చేశారు. 'ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసు ఉద్యోగాలకు ఎక్కువగా క్షేత్ర స్థాయిలో పని చేయాల్సి ఉంటుంది.. ప్రజల కష్టాలను నేరుగా వినాల్సి ఉంటుంది.. ఇందుకు శారీరక దృఢత్వం, అవసరం.. కొన్నిసార్లు కఠిన సమయాల్లో పని చేయాల్సి ఉంటుంది.. వైకల్యం ఉన్న వారిని గౌరవిస్తు న్నాను... కానీ వైకల్యం ఉన్న ÷లైట్‌ను విమానయాన సంస్థలు నియమించు కుంటాయా? వైకల్యం ఉన్న సర్జన్ సేవలను మీరు విశ్వసిస్తారా?' అంటూ ఐఏఎస్ అధికారిని స్మితసబర్వాల్ ట్వీట్ చేశారు. అయితే దివ్యాంగులపై స్మిత వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతం

**2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించే లక్ష్యం**

**కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే వ్యాధులకు కారణం**

**అంచనా వేసిన ఆర్థిక సర్వే..పార్లమెంట్‌కు సమర్పణ**

**న్యూఢిల్లీ,జూలై22:** కేంద్ర బడ్జెట్ 2024..ప్రవేశపెట్టే ముందు.. ఆర్థిక సర్వేను పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టారు. తేదీ లోక్ సభలో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చాలా కీలకమైన అంశాలు ఉన్నాయి. దేశ ఆర్థిక వృద్ధి 6.5 నుంచి 7 శాతంగా ఉంటుందని అంచనా. మార్కెట్ అంచనాలు చాలా ఎక్కువ గా ఉన్నాయని.. అందుకు తగ్గట్టుగా రిస్క్ ఎక్కువగా ఉంటుందని.. అయినా వృద్ధి రేటును కొనసాగుతుందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణం.. ధరల సూచి 4.5 శాతంగా ఉంటుందని.. 2026 నాటికి ధరల సూచిని 4.1 శాతానికి తగ్గించటమే లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. దేశంలోని ప్రజలు 54 శాతం వ్యాధులు, రోగాలకు కల్తీ, అనారోగ్యకరమైన ఆహారమే కారణం అని.. ఈ విషయంలో మార్పు అవసరం అని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. సమతుల్యమైన ఆహారం, నాణ్యమైన ఆహారం వైపు మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక సర్వే చెబుతోంది. చైనా నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా పెరిగినట్లు ఆర్థిక సర్వే వెల్లడించింది. దీని వల్ల దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతులు పెంచటానికి ఈ పెట్టుబడులు ఎంతో ఉపయోగపడతాయని స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్..ప్రభావం ఉద్యోగులు, కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. పప్పు ధాన్యాల లోటు కొనసాగటం వల్ల.. దిగుమతులు తప్పవు అనేది స్పష్టం చేసింది ఆర్థిక సర్వే. దేశంలోని బ్యాంకింగ్, ఆర్థిక రంగాలు అద్భుతమైన పనితీరు చూపించటంతో.. ఆర్థిక ఒడుదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ఆర్థిక సర్వే స్పష్టం చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు, దేశంలోని క్లిష్టమైన ఆర్థిక రంగాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే స్థానిక ఉత్పత్తులు, వినియోగం ద్వారానే అడ్డుకట్ట వేయొచ్చని అభిప్రాయపడింది ఆర్థిక సర్వే. దీంతో పాటు గణాంక అనుబంధాన్ని కూడా సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనమిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనమిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒక రోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. అంతర్జాతీయ భౌగోళిక పరిణామాలు, వాటి ప్రభావం ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయాలను ప్రభావితం చేయొచ్చు. ఈ ఏడాది సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కార్పొరేట్, బ్యాంకింగ్ బ్యాలెన్స్ షీట్స్ బలంగా ఉన్నాయి. ప్రైవేటు పెట్టుబడుల వృద్ధికి ఇది దోహదం చేస్తుంది. భారత వృద్ధిలో క్యాపిటల్ మార్కెట్‌లది కీలకపాత్ర. భౌగోళిక రాజకీయ, ఆర్థిక పరిణామాలను తట్టుకోలదని ఆర్థిక సర్వే అభిప్రాయం.

# లోకేశ్‌తో మంత్రి సత్యకుమార్ భేటీ

**ఎన్డీఏ కూటమిలో చేరికలపై కలిసే నిర్ణయం**

**ఇరు నేతల మధ్య ఆసక్తికర చర్చ**

**అమరావతి,జూలై22:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లోని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఛాంబర్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, ఆయనకు మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. అసెంబ్లీ సమావేశాల అనంతరం మొదటగా ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌తో సహా బీజేపీ ఎమ్మెల్యేలు లోకేశ్ ఛాంబర్‌కి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు పలు అంశాలపై చర్చించారు. చాలా మంది వైసీపీ నేతలు తమ పార్టీ వైపు చూస్తున్నారని లోకేశ్‌కు బీజేపీ నేతలు చెప్పారు. అయినా తాము ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవట్లేదని వెల్లడించారు. ఎన్డీయే కూటమిలో చేరికలపై కూటమి పక్షాల నేతలు కలిసి కూర్చొని మాట్లాడుకుంటే మంచిదని బీజేపీ ఎమ్మెల్యేలు లోకేశ్‌కు చెప్పారు. ఈ ప్రతిపాదనపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇదే సరైన పద్ధతి అని దాన్ని వల్ల కూటమిలోని పార్టీల మధ్య ఎలాంటి భేదాభి ప్రాయాలు రాకుండా ఉంటాయని లోకేశ్ వారికి చెప్పారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా నుంచి వైసీపీ నేత తోట త్రిమూర్తులు బీజేపీలో చేరుతున్నారా లేదా అనే అంశం చర్చకు వచ్చింది. పార్టీలో ఆయన చేరికపై వస్తున్న ఊహాగానాలపై మంత్రి సత్యకుమార్‌ను అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రశ్నలు లేవనెత్తారు. దీనికి సంబంధించి అలాంటి నిర్ణయం పార్టీలో ఇంకా చర్చకు రాలేదంటూ మంత్రి సత్యకుమార్ సమాధానం ఇచ్చారు.

# బడ్జెట్ సామాన్యులకు చిక్కేనా ?




పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఓట్ ఆన్ అకౌంట్ తరవాత ఎన్నికలు..ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత పూర్తిస్థాయి బడ్జెట సమావేశాలు మొదలయ్యాయి. ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న అనేక అంశాలకు, సమస్యలకు పార్లమెంట్ జవాబుదారీ కావాలి. ప్రజలకు తాము అండగా ఉన్నామన్న సంకేతం వెళ్లాలి. అప్పుడే ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. ఇకపోతే దేశానికి దశాదిశానిర్దేశం చేసేలా బడ్జెట్ పద్దులు ఉండాలి. బడ్జెట్ అనగానే దేశ అభివృద్ధి ముఖచిత్రం కనిపించాలి. అంకెలా గారడీ కాకుండా దేశాన్ని నిలబెట్టేలా, ఆపన్నులను ఆదుకునేలా, భవిష్యత్ దర్శనం చూపేలా ఉండాలి. కానీ ఏటా మొక్కుబడి బడ్జెట్ ప్రసగాలు సాగుతున్నాయి. గత పదేళ్లలో ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న వారికి ఏ రకంగానూ బడ్జెట్‌లో ఏరడింపు కలగలేదు. ఈ క్రమంలో మంగళవారం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌పై దేశ ప్రజల్లో సహజంగానే ఆసక్తి కలుగుతోంది. గత పదేళ్లకు భిన్నంగా బడ్జెట్ ఉంటుందా అన్న ఆసక్తి, ఉత్కంఠ కూడా కలుగుతోంది. తొలిసారి సంకీర్ణంలోకి అడుగుపెట్టిన మోడీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న తొలి బడ్జెట్ కావడంతో విపక్షాలతో సహా, అన్ని తరగతుల ప్రజలు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా ఆసక్తి కనబరు స్తున్నారు. దీంతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టే బడ్జెట్‌పై సర్వత్రా చర్చ సాగుతోంది. ఇకపోతే దేశ ప్రజలంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏడోసారి కేంద్రబడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. అంతకుముందు పార్లమెంటులో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. నిర్మలా సీతారామన్ పేరిట వరుసగా ఏడు బడ్జెట్‌లు సమర్పించిన రికార్డు నమోదు కానుంది. ఇప్పటి వరకు ఈ రికార్డు మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు నిర్మలా సీతారామన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవస్థలోని వేర్వేరు వాటాదారులతో చాలాసార్లు చర్చలు జరిపింది. విద్య, ఆరోగ్య రంగం, క్యాపిటల్ మార్కెట్, ఉపాధి, నైపుణ్యాలతో పాటు రంగాలకు చెందిన అధికారులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. పలువురు ఆర్థికవేత్తలతోనూ ఆర్థిక మంత్రి సమావేశమయ్యారు. బడ్జెట్‌లో ద్రవ్యలోటు తగ్గింపుపై దృష్టి సారించాలని ఆర్థికవేత్తలు కేంద్రానికి సూచించారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని రైతు సంఘాలు ఆర్థిక మంత్రిని కోరాయి. ఇకపోతే ఈసారి కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు ప్రాధాన్యత దక్కాలని ఈ రెండు రాష్ట్రాలు కోరుకుంటున్నాయి. రెండు రాష్ట్రాల సిఎంలు పలుమార్లు కేంద్రమంత్రులను కలిసి ఇప్పటికే వివిధ అంశాలపై వినతులు సమరపించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కీలక భాగస్వామిగా ఉన్న టీడీపీ.. ఏపీ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు, ప్రాజెక్టులు కేటాయించాలని కేంద్రాన్ని కోరుతోంది. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రధాని మోదీ సహా కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోనూ ఈసారి బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచు కోవడంతో.. రాష్ట్రానికి గతానికంటే ఎక్కువ లబ్ది చేకూరేలా నిర్ణయాలు ఉండొచ్చనే చర్చ జరుగుతోంది. గతంలో లాగానే బడ్జెట్ 2024 కూడా పేపర్‌లెస్ ఫార్మాట్‌లో ఉండనుంది. బడ్జెట్ పత్రాలు హిందీ, ఇంగ్లీష్ మాత్రమే అందుబాటులో ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన అన్ని పత్రాలు 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్'లో అందుబాటులో ఉంటాయి. దీంతో పార్లమెంట్ సభ్యులు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బడ్జెట్ పత్రాలు అందుతాయి. బడ్జెట్ సమర్పించిన కొద్దిసేపటికే అన్ని పత్రాలు ఈ యాప్‌లో అందుబాటులోకి రానున్నాయి. ఈ సారి బడ్జెట్ లో కేంద్రం ప్రజాకర్షక విధానాలవైపే మొగ్గుచూప బోతున్నట్టు తెలిసింది. ఆదాయపన్నుల్లో ఉపశమనం, కిసాన్ సమ్మాన్ నిధి, ఇళ్ల నిర్మాణాలకు ఊతమిచ్చే విధంగా నిర్ణయాలు ఉండబోతున్నట్లు తెలిసింది. మరోవైపు ఆదివారం అఖిలపక్ష స మావేశం జరిగింది. ఇందులో సంఘటిత ప్రతిపక్షాలు పలు కీలక విషయాలను ప్రభుత్వం ముందుంచాయి. విపక్షం బలంగా ఉండడం వంటి కారాణాల వల్ల పార్లమెంట్ సమావేశాల్లో ఇక దాటవేత ధోరణి కుదరదు. ప్రత్యేకించి నీట్ వివాదం, పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజ్ వంటి విషయాలపై సభలలో చర్చకు అవకాశం ఇవ్వాల్సిందే అని ప్రతిపక్షాలు అఖిలపక్షంలో పట్టుపట్టాయి. అనుకున్నట్లుగానే తొలిరోజే అంటే సోమవారమే దీనిపై విపక్ష నేత రాహుల్ ప్రస్తావించారు. చర్చకు పట్టుబట్టారు. అలాగే అనేకమైన ప్రజల అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. బడ్జెట్‌తో పాటు, ప్రజా సమస్యలపై సహేతుకమైన సమాధానం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉండాల్సిందే. గతంలో లాగా వాయిదాలు వేయడం,దాటవేయడం, ఎంపిలను సస్పెండ్ చేయడం లాంటి చర్యలు కదరవని గుర్తించాలి. ఇక ప్రభుత్వానికి కూడా సభా నిర్వహణలో అందరి మద్దతు అవసరం. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధం అని అఖిలపక్షంలో కేంద్రమంత్రులు వెల్లడించారు. అయితే ఏదైనా కూడా సభా నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు. వీటిని అంతా పాటించాల్సిందేనని ప్రతిపక్ష నేతలకు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సభ అందరిదీ, సమిష్టి సహకార వైఖరితోనే నిర్ణీత రీతిలో సభలు నిర్వహించేందుకు వీలుంటుందని స్పష్టం చేశారు. అదే సమయంలో విపక్షాలు కూడా సమర్థంగా పనిచేయాల్సి ఉంటుంది. కేవలం గొడవలు సృష్టించేందుకు కాకుండా ఉమ్మడిగా సమస్యలపై చర్చించి ప్రభుత్వాన్ని నిలదీయగలగాలి. ఏదేమైనా సమావేశాలు అన్నవి ప్రజలకు సంబంధించినవిగా అటు ప్రభుత్వం, ఇటు విపక్షం గుర్తించాలి. ఇవి తమ ప్రతిష్టకు సంబంధించినవిగా చూడరాదు. ప్రతిష్టకు, పంతాలకు కూడా ఇది సమయం కాదు. ప్రజల సమస్యలపై పార్లమెంట్ జవాబుదారీగా వ్యవహరించాలి. గతంకన్నా భిన్నంగా సభ సాగిందన్న పేరు రావాలి. అప్పుడే దేశంలో నాయకులపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బలపడుతుందని గుర్తించాలి.

# బడ్జెట్ ప్రవేశంలో నిర్మల చరిత్ర

**- అత్యధిక సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత - మరోమారు ఎవ్వరికీ అందనంతగా రికార్డు**

**న్యూఢిల్లీ,జూలై22:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జులై 23న మంగళవారం మరోమారు పార్లమెంట్‌లో 2024-25 బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతున్నారు. మోదీ 3.0 సర్కారులో ఆమె ప్రవేశపెడుతున్న మొదటి బడ్జెట్ కాగా, ఆమె మొత్తంగా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థికమంత్రి, మహిళా మంత్రిగా చరిత్ర సృష్టించబోతున్నారు. గతంలో ఉన్న రికార్డునలు తిరగరాయబోతున్నారు. మొత్తంగా చూస్తే ఆమె ప్రవేశపెడుతున్న ఏడో కేంద్ర బడ్జెట్ ద్వారా తన పేరును చరిత్రలో లిఖించుకో బోతున్నారు. ఇప్పటికే నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఐదు పూర్తిస్థాయి బడ్జెట్ లు సమర్పించగా.. ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు.. ఇప్పుడు ఆరోసారి పూర్తిస్థాయి బ్జడెట్ ను ప్రవేశబెట్టి.. మరో రికార్డును తిరగరాయనున్నారు. ఇంతకుముందు వరుసగా ఐదు కేంద్ర బడ్జెట్లు ప్రవేశపెట్టిన మొరార్జీ దేశాయ్, అరుణ్‌జైట్లీ, పి.చిదంబరం, యశ్వంత్‌సిన్హా, మన్మోహన్‌సింగ్‌ను ఆమె అధిగమించనున్నారు. 1959 నుంచి 1964 వరకు ఆర్థిక మంత్రిగా ఉన్న మొరార్జీ దేశాయ్ ఐదుమార్లు పూర్తి బడ్జెట్లు, ఒక మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తంగా మొరార్జీ దేశాయ్ అత్యధికసార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఇన్నాళ్లు అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మొరార్జీ దేశాయ్ పేరు మీదే ఉంది. దీనిని ఎవ్వరూ బ్రేక్ చేయలేదు.. అయితే.. తాజా బడ్జెట్ తో నిర్మలా సీతారామన్ వరుసగా ఆరుసార్లు పూర్తి స్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనతను సాధించబోతున్నారు. వాస్తవానికి ఇందిరా గాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళ నిర్మలా సీతారామన్.. ప్రధాని హోదాలో ఉంటూ నాడు ఇందిరా గాంధీ బడ్జెట్ ప్రవేశపెట్టారు. స్వతంత్ర భారతదేశంలో తొలి పూర్తిస్థాయి మహిళా ఆర్థిక మంత్రిగా ఎక్కువ కాలం కొనసాగిన నేతగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే రికార్డును నమోదు చేసుకున్నారు.వాస్తవానికి బడ్జెట్ ప్రవేశపెట్టడంలోనూ నిర్మల సీతారామన్ కొత్త పోకడలు తీసుకొచ్చారు. సంప్రదాయ బ్రీఫ్‌కేస్ విధానానికి ఆమె మంగళం పాడారు. జాతీయ చిహ్నంతో కూడిన ఖాతా పుస్తకం తరహాలో ఉండే బ్యాగులో ఆమె బ్జడెట్ పత్రాలు తీసుకొచ్చే సంప్రదాయానికి ఆమె శ్రీకారం చుట్టారు. 2019లో తొలి బ్జడెట్ నుంచి ఆమె ఖాతా బుక్ విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇప్పటి వరకు అతి సుదీర్ఘ బ్జడెట్ ప్రసంగం రికార్డు, అతి స్వల్ప ప్రసంగం రికార్డు కూడా నిర్మలా సీతారామన్ పేరిటే ఉన్నాయి. 2020లో ఆమె చేసిన బడ్జెట్ ప్రసంగం రెండు గంటల 40 నిమిషాలు సాగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో ఆమె చేసిన 57 నిమిషాల ప్రసంగం ఇప్పటి వరకు చేసిన ప్రసంగాల్లో అత్యల్పమైనది. నిర్మలా సీతారామన్.. 2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఆమెను కొనసాగుతున్నారు. మోదీ త్రీ పాయింట్ ఓ లో మొత్తం ఐదేళ్ల కాలానికి ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ కొనసాగితే అది కూడా ఒక రికార్డవుతుంది.. ప్రస్తుతం నిర్మలా సీతారామన్ కర్ణాటక నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# రసవత్తరంగా అమెరికా అధ్యక్ష ఎన్నికలు

**- బరిలోంచి తప్పకుంటున్నట్లు బైడెన్ ప్రకటన - కమలా హారిస్‌కు మద్దతు తెలిపిన అధ్యక్షుడు జోబైడెన్**
**- తొలిసారి రేసులో భారత సంతతి అమెరికా మహిళ - బైడెన్ తప్పకోవడాన్ని స్వాగతించిన ఒబామా**
**- అనూహ్యంగా మిషెల్ ఒబామా పేరు తెరపైకి రాక**



**న్యూయార్క్,జూలై22:** అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఆసక్తికరంగ ఆమారబోతున్నాయి. ట్రంప్‌కు పోటీగా మారోమారు బరిలిలో నిలవాలనుకున్న ప్రస్తు అధ్యక్షుడు జో బైడెన్ బరినుంచి తప్పుకున్నారు. తన మద్దతును ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌కు ప్రకటించారు. అనూహ్యంగా ఇప్పుడు తెరపైకి మాజీ అధ్యక్షుడు ఒబామా సతీమణి మిషెల్ ఒబామా పేరు కూడా వచ్చింది. భారతీయ మూలాలున్న కమలా హారిస్ అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచినట్లు వార్తు రావడం, మిషెల్ కూడా రంగంలోకి వచ్చినట్లు తేలడంతో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ 2024 అధ్యక్ష రేసు నుంచి వైదొలగాలని నిర్ణయించగా, వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్‌కి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. 81 ఏళ్ల బైడెన్ వయోభారంతో, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. దేశ ప్రయోజనాల కోసం తాను పోటీ నుంచి తప్పు కొంటున్నట్లు ప్రకటించారు. డెమొక్రాట్ల సీనియర్ల ఒత్తిడిని గౌరవిస్తున్నట్లు వ్యాఖ్యానిం చారు. అయితే డెమొక్రాట్ల నుంచి కమలా హారిస్‌కే అనూహ్యమైన మద్దతు లభిస్తోంది. కాలిఫోర్నియాలోని జమైకా-అమెరికన్ ప్రొఫెసర్ డోనాల్డ్ జె హారిస్, తమిళ జీవశాస్త్రవేత్త శ్యామల గోపాలన్ దంపతులకు కమలా దేవి హారిస్1964 అక్టోబర్ 20న జన్మించారు. కమలా హారిస్ భారత సంతతి మహిళగా గుర్తింపు పొందారు. అయితే ఆమె తల్లిదండ్రులు కొన్నాళ్లకే విడాకులు తీసుకున్నారు. అనంతరం కమలా తన తల్లితో కలిసి జీవిస్తున్నారు. ఆమె తన బ్యాచిలర్ డిగ్రీ కోసం చారిత్రాత్మక ఆల్ బ్లాక్ కళాశాల అయిన హోవార్డ్ విశ్వవిద్యాలయానికి వెళ్లారు. కమలా హారిస్ పొలిటికల్ సైన్స్, ఆర్థికశాస్త్రంలో డిగ్రీ పట్టా పొందారు. అనంతరం న్యాయశాస్త్రంలో చేరారు. 1990 లో బార్ అసోసియేషన్ సభ్యురాలిగా మారి, అదే ఏడాది కాలిఫోర్నియాలో డిప్యూటీ డిస్ట్రిక్ట్ అటార్నీగా వృత్తిని ప్రారంభించారు. 2003లో శాన్?ఫ్రాన్సిస్కో డిస్ట్రిక్ట్ అటార్నీగా ఎన్నికయ్యారు. 2007 చివరలో, అప్పటికే జిల్లా న్యాయవాదిగా పనిచేస్తూ.. అధ్యక్ష బరిలో నిలిచిన బరాక్ ఒబామాకు మద్దతు తెలిపారు. ఒబామా అధ్యక్షుడైన తర్వాత 2010లో ఒకసారి, 2014లో మరోసారి అటార్నీ జనరల్‌గా విధులు నిర్వహించారు. 2017లో ఆమె తన స్వరాష్ట్రం నుంచి జూనియర్ యూఎస్ సెనేటర్ అయ్యారు. ఆరోగ్య సంస్కరణలు, పన్ను,వలసదా రులకు పౌరసత్వం, తుపాకీ నియంత్రణ చట్టాల మీద ప్రచారాలతో ఆమె పేరు ప్రపంచ వ్యాప్తంగా ఒక్కసారిగా మార్మోగిపోయింది. సెనేట్‌లో పనిచేసిన రెండో ఆఫ్రికన్ అమెరికన్, తొలి ఆగ్నేయాసియా మహిళగా గుర్తింపు పొందారు. 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన కమలా హారిస్, జో బైడెన్‌కు మద్దతుగా రేసు నుంచి తప్పుకున్నారు. అనంతరం ఆయన పాలనలో వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. తాజాగా అమెరికా అధ్యక్ష బరిలో దిగుతు న్నారు. ఆగస్ట్‌లో జరగనున్న ఈవెంట్‌లో డెమొక్రాట్లు తమ అధ్యక్ష అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. ఈ నామినేషన్‌లో గెలిస్తే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న తొలి భారత సంతతి మహిళగా కమలా హారిస్ చరిత్ర సృష్టిస్తారు.అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధిస్తే, దేశానికి మొదటి భారతీయ సంతతి మహిళ అధ్యక్షురాలు కాగలరు. 'అమెరికా అధ్యక్ష రేసులో నిలిచేం దుకు అధ్యక్షుడి ఆమోదం పొందడం గౌరవంగా ఉంది,' అని కమలా పేర్కొన్నారు. జో బైడెన్ కన్నా కమలా హారిస్‌ను ఓడించడమే చాలా సులభం అని ట్రంప్ వ్యాఖ్యానించడం తో రాజకీయాలు రసవత్త రంగా మారాయి. వైట్ హౌస్ రేసు నుండి వైదొలగాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీసుకున్న నిర్ణయాన్ని అమెరికా మాజీ అధ్యక్షు డు బరాక్ ఒబామా ప్రశంసించారు. బైడెన్ తీసుకున్న నిర్ణయం దేశంపై ఆయనకున్న ప్రేమను చాటుతోందని ఒబామా వ్యాఖ్యాని ంచారు. రెండోసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయనకు అన్ని అర్హతలు ఉన్నాయని.. అయినప్పటికీ ఇలాంటి నిర్ణయం తీసుకున్నా రంటే గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా బైడెన్ అంతర్జా తీయ వేదికపై అమెరికా గొప్పతనాన్ని ఇనుమడింపజేశారని, నాటోను పునరుజ్జీవిం పజేసినట్లు తెలిపారు.ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఏకం చేశారన్నారు. అయితే రానున్న రోజుల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటా యని, అధ్యక్ష అభ్యర్థి ఎంపికలో డెమొక్రటిక్ పార్టీ ఆచితూచి అడుగులు వేయాలని అప్రమ త్తం చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ని అధ్యక్ష బరిలో నిలపాలని ఆ పార్టీ ఆలోచిస్తున్నా.. ఒబామా ఈ అంశాన్ని లేవనెత్తకపోవడం, అభ్యర్థి ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని అనడం పార్టీలో చర్చనీయాంశం అవుతోంది. కమలా హారిస్ అభ్యర్థిత్వానికి బైడెన్ మద్దతు ప్రకటించగా.. ఒబామా మాత్రం ఇప్పటివరకు ఆమెకు మద్దతు ప్రకటించకపోగా.. కొత్త నామినీ ఎంపిక కోసం సరైన పక్రియతో ముందుకు రావాలని పిలుపుని వ్వడం చర్చనీయాంశంగా మారింది. ఒబామాను హారిస్‌కు మెంటా ర్‌గా చెబుతుంటారు.

## వివాదంలో ఐఏఎస్ స్మితా సబర్వాల్

**సివిల్స్ ఎంపికలో వికలాంగ కోటాపై పోస్ట్**
**తేనెతుట్టెను కదపడంతో పలువురు విమర్శలు**



**హైదరాబాద్,జూలై22:** ట్రైనీ ఐఏఎస్ అధికారి పూజా ఖేద్కర్ వివాదం తర్వాత ఇప్పుడు సివిల్ సర్వీసెస్ ఎంపిక విధానం గురించి కొత్త చర్చ మొదలైంది. ఈ వివాదం నేపథ్యంలో తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ ఐఏఎస్‌లో వికలాంగుల కోటాపై తన అభిప్రాయాలను సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్'లో పంచుకున్నారు. ఈ చర్చ ప్రస్తుతం ఊపందుకుంది. వైకల్యం ఉన్న పైలట్‌ను ఎయిర్ లైన్ నియమించుకుంటుందా? లేదా మీరు వైకల్యం ఉన్న సర్జన్‌ని విశ్వసిస్తారా అంటూ పోస్ట్ చేశారు. సివిల్ సర్వీసెస్ అధికారుల బాధ్యత అనేది ఫీల్డ్ వర్క్, పన్నులు విధించడం, ప్రజల మనోవేదనలను నేరుగా వినడం వంటివి ఉంటాయి. కాబట్టి ఈ ప్రీమియర్ సర్వీస్‌కు ఈ కోటా అవసరమా అని తన అభిప్రాయాలను వెల్లడించారు. స్మిత సబర్వాల్ పోస్ట్ చూసిన నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. వికలాంగుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న కార్యకర్తలు ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శిస్తున్నారు. వికలాంగులను 'సంకుచిత దృక్పథం'తో చూడరాదని, వారి అర్హతపై ఇలా మాట్లాడటం సరికాదని అంటున్నారు. దీనిపై శ్రీకాంత్ మిర్యాల అనే రచయిత, సైకియార్టిస్ట్ ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఈ పోస్టులో ప్రత్యక్ష ఉదాహరణలతో గతంలో ఎంబీబీఎస్ చదివేటప్పుడు తన ప్రిన్సిపాల్ కాలుకి పోలియో సోకి సరిగా నడవలేనివారు, అయినా కూడా ఎడమచేత్తో రాసి, పాఠాలు చెప్పారాని గుర్తు చేశారు. ఇలా అనేక మంది దివ్యాంగులు పలు రంగాల్లో ఉన్నట్లు గుర్తు చేశారు. అంతేకాదు ఉన్నత స్థానంలో ఉన్న అధికారులు ఇలా ట్వీట్ చేయడం సరికాదని కామెంట్లు చేస్తున్నారు. మీ పని మీరు సరిగ్గా చేయండి చాలు. అంతేకానీ మీకు సలహాలు ఇచ్చే స్థాయి ఇంకా రాలేదని చెబుతున్నారు. అంతేకాదు గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ దగ్గర పనిచేసిన ఈ అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. ట్రైనీ ఐఏఎస్ అధికారి పూజా ఖేద్కర్‌పై అనుచిత ప్రవర్తన ఆరోపణల మధ్య ఈ వివాదం మొదలైంది. యూపీఎస్‌సీ పరీక్షలో తన అభ్యర్థిత్వాన్ని పొందేందుకు వైకల్యం, ఇతర వెనుకబడిన తరగతి కోటాను దుర్వినియోగం చేసినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఫేక్ ఐడెంటిటీ ఇచ్చి అనుమతించిన దానికంటే ఎక్కువ ప్రయత్నిం చారనే ఆరోపణలపై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఖేద్కర్‌పై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో స్మిత వ్యాఖ్యలు పలువురి విమర్శలకు కారణమయ్యింది.

## వైభవంగా మహంకాళి బోనాలు

**- భవిష్యవాణి వినిపించిన మాతంగి**
**- విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి**



హైదరాబాద్,జూలై22: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి సిఎం రేవంత్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించాలి. అలాగే సిఎస్ శాంతికుమారి బోనం సమర్పించారు. ఇకపోతే సోమవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చారు. బోనం, వడి బియ్యం, చీర సారెలతో అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. బోనాల సందర్భంగా రంగం భవిష్యవాణి కార్యక్రమం జరిగింది. రెండోరోజు సోవారం తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. వడి బియ్యం, చీర సారెలతో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. పచ్చి కుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. 'నాకు సంతోషంగా ఉంది. నాకు కావాల్సిన పూజలన్నీ అందిస్తు న్నారు. బాలికలు, యువతులు, మహిళలు ఇలా ఎవరు బోనం సమర్పించినా స్వీకరిస్తా. పంటలు బాగా పండుతాయి. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కోరినన్ని వర్షాలు కురుస్తున్నాయి. నన్ను చూడాలంటే 48 గంటలు కష్టం అంటున్నారు. ఆమాత్రం కష్టపడలేరా?. ఏమి తెచ్చినా ఆనందంగా తీసుకుంటా. ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతా. ప్రజలను చల్లగా కాపాడుకుంటా. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా. నా రూపాన్ని పెట్టండి. నారూపాన్ని తప్పకుండా పెట్టించుకుంటా, నిలబెట్టుకుంటా. నా గ్రామ ప్రజలందరూ చల్లని సాగపడు తున్నారు.. అంటూ స్వర్ణలత భవిష్యవాణిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా, రంగం నేపథ్యంలో మహంకాళి అమ్మవారి దర్శనాలను అధికారులు నిలిపివేశారు. అంతకుముందు అంబారీ ఊరేగింపు అందరినీ ఆకట్టుకున్నది. సాయంత్రం 7 గంటలకు ఫలహారం బండ్ల ఊరేగింపుతో బోనాల జాతర ముగియనుంది.

## మేడిగడ్డ వద్ద భారీగా వరదనీరు

**జయశంకర్ భూపాలపల్లి/ములుగు,జూలై22:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద ప్రవాహం పోటెత్తుతోంది. తెలంగాణతో పాటు ఎగువన ఉన్న మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తుండటంతో గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సోమవారం బరాజ్ ఇన్‌ఫ్లో 8,68,850 క్యూసెక్కులకు పెరిగింది.బ్యారేజీలో 85 గేట్లు ఎత్తి 8,68,850 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా అన్నారం బరాజ్‌కు 17,200 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. భారీ వర్షాల నేపథ్యంలో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్ట్‌లు జలకళలను సంతరించుకుం టున్నాయి. వరద నీటి తీవ్రతకు పలుచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కాగా, ములుగు జిల్లాలో కురిసిన వర్షాలకు రాళ్లవాగు ప్రవాహానికి బండారు పల్లి వద్ద రహదారి కొట్టుకు పోయింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోనేం దుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మంత్రి వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, ఆర్ అండ్ బీ డీఈ. రఘువీర్, తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## ఎపి అసెంబ్లీలో ఆసక్తికర ఘటన

**అమరావతి,జూలై22:** ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. మాజీ సీఎం జగన్, తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు మధ్య సంభాషణ జరిగింది. సమావేశాలు జరిగినన్ని రోజులూ సభకు రావాలని జగన్‌ను రఘురామ కోరగా.. హాజరవుతానని ఆయన బదులిచ్చారు.

# పంట రుణాల చెక్కులను అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

## తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

**వర్ధన్నపేట ప్రతినిధి : జూలై 22,**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ లో భాగంగా పాక్స్ వర్ధన్నపేట,రాయపర్తి మరియు కొలన్ పల్లి సొసైటీ పరిధిలోని రుణ మాఫీ అయిన పలు గ్రామాల 44 మంది రైతులకు 34 లక్షల 20 వేల రూపాయల కొత్త పంట రుణాల చెక్కులను అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు
ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న అర్ధికస్థితిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కార్యకలాపాలకు స్థిరంగా ఉండే విద%శీ%గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం ఋణ మాఫీ అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు.రుణ మాఫీ ద్వారా రైతులకు చేరినటువంటి డబ్బులను త్వరగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రుణ మాఫీ కాని రైతుల ఎవరైతే ఉన్నారో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు,కొన్ని చిన్న సమస్యల వల్ల ఆలస్యం జరుగుతుంది అంతేకానీ వేరే కారణాలు ఏమి వుండవు.రుణ మాఫీ కానీ రైతులు నేరుగా వ్యవసాయ అధికారుల దగ్గరికి వెళ్తే సమస్యను వెంటనే పరిష్కరించి రుణ మాఫీ అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపడతారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాంక్ సిబ్బంది రైతులకు సహకరించాలని అన్నారు.ఈ రుణ మాఫీ ప్రక్రియ పూర్తి స్థాయిలో రైతులకు చేరేలా అధికారులు ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అరుణ,పాక్స్ చైర్మన్లు రాజేష్ ఖన్నా,రామచంద్ర రెడ్డి,వెంకట్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు దేవేందర్ రావు,పాక్స్ డైరెక్టర్లు,బ్యాంక్ మేనేజర్ సమత,రైతులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# భారత జాతీయ జెండాను ఆమోదించి నేటికి 77 ఏళ్లు అవుతోంది



**హైదరాబాద్ : జూలై 22,**

1947, జులై 22 న నిర్వహించిన రాజ్యాంగ సభలో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు, మధ్యలో అశోక చక్రంతో రూపొందించిన జెండాను భారత జాతీయ జెండాగా ఆమోదించారు. జాతీయ జెండాను రూపొంచిన పింగళి వెంకయ్య తెలుగువారు కావడం మనకు గర్వకారణం.

# ఆత్మగౌరవానికి ప్రతీక ....జాతీయ పతాకం....

**హైదరాబాద్ : జూలై 22,**

**అఖండ భారతావని సగర్వంగా ఆవిష్కరించుకునే మువ్వెన్నెల జాతీయ పతాకం....**
**భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య తెలుగు జాతికే గర్వకారణం.....**
**మన జాతీయ జెండా మన దేశానికి గర్వ కారణం. ఆ నిబద్ధతను శ్రద్ధ శక్తులతో నిర్వహించడం మన బాధ్యత...**
**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి...**



మన మువ్వన్నెల జెండా మనమంతా భారతీయులమని చెప్పటానికి దోహదపడుతు ఒది. స్వాతంత్ర్య పోరాటకాలంలో సహాయ నిరాకరణ ఉద్యమం జరుగుతున్న సందర్భం లో మహాత్మగాంధీ విజయవాడ వచ్చిన సందర్భంగా జాతీయ జెండాను రూపొంది ంచమని పింగళి వెంకయ్యను కోరగా వెంటనే గాంధీజీ సూచనతో వెంకయ్య ఒక జెండాను తయారుచేశారని, ఆ జెండాకే కొన్ని స్వల్ప మార్పులు చేసి 1947 జులై 22న మన జాతీయ నాయకులు జాతీయజెండాగా అమోదించారని మనం చరిత్ర పుస్తకాలలో చదువుకుంటున్నాము. పింగళి వెంకయ్య రూపొందించిన జెండాను "స్వరాజ్య జెండాగా" పిలుస్తారు. హిందూ, ముస్లిం ఐక్యతకు చిహ్నంగా ఈ జెండాను భావిస్తారు. పింగళి వెంకయ్య "జెండా వెంకయ్యగా" కూడా పేరు పొందారు. జాతీయ జెండాను పింగళి వెంకయ్య రూపొందించగా, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కళాకారిణి సూరయ్య త్యాబ్జీ జెండాకు తుది రూపం ఇచ్చిందని కొందరు చరిత్ర కారులు తెలియజేస్తున్నారు. తెలుగు వాడయిన పింగళి వెంకయ్య స్వాతంత్ర్య ఉద్యమకాలంలో గాంధీజీ స్ఫూర్తితో దేశానికి ఎనలేని సేవలు అందించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. కేంద్రప్రభుత్వం వెంకయ్య సేవలను గుర్తించి 2009లో ఆయన స్మారకార్థం ఒక తపాలా బిళ్లను విడుదల చేసింది. పింగళి వెంకయ్యకు భారతరత్న పురస్కారం ప్రధానం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిఫారసు చేసింది. పింగళి జయంతి, వర్ధంతి వేడుకలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు జరపాలని పలువురు విజ్ఞప్తి చేసియున్నారు. విజయవాడ మాజీ పార్లమెంట్ సభ్యులు లగడపాటి రాజగోపాల్ నేతృత్వంలో కొంతకాలం క్రితం పింగళి వెంకయ్యకు ప్రాచుర్యం కల్పించే దిశగా కొన్ని కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దేశసమగ్రతకు, భారతీయుల ఆత్మగౌరవానికి మన మువ్వన్నెల జెండా ప్రతీక. జాతీయజెండాను గౌరవించటానికి కేంద్రప్రభుత్వం పలు నిబంధనలను రూపొందించింది. కేంద్రప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం ప్లాస్టిక్ జెండాలను వాడరాదు. జాతీయజెండాను అగౌరవపరచరాదు. జాతీయజెండాకు అత్యుత్తమ స్థానం ఇవ్వాలి. చిరిగిన జెండాలను వినియోగించరాదు. అయితే వాస్తవ పరిస్థితులను చూసినట్లయితే స్వాతంత్ర్య దినోత్సవం మరియు గణతంత్ర దినోత్సవం నాడు విద్యార్థులు మరియు సాధారణ పౌరులు ప్లాస్టిక్ జెండాలను అలంకరణకు ఉపయోగిస్తున్నారు. జెండావందనం అనంతరం ఈ ప్లాస్టిక్ జెండాలు రహదారులపై దర్శనమిస్తున్నాయి. జాతీయజెండాను గౌరవించే విషయంలో పలు నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ వాటిని పెద్దగా ఎవరూ ప్రచారం చేయటం లేదు. కొందరు రాజకీయ నాయకులు సైతం అవగాహనలేమితో జాతీయజెండాను అగౌరవపరుస్తున్నారు. పత్రికలలో జాతీయజెండాతో కూడి ఉన్న వాణిజ్య ప్రకటనలు ముద్రించరాదు. వాణిజ్య పరంగా జాతీయ జెండాను వినియోగించరాదు. కానీ కొన్ని బహుళజాతి కంపెనీలు పరోక్షంగా దేశభక్తి పేరుతో జాతీయ జెండాను వాణిజ్య ప్రకటనలలో వినియోగించటం మనం అప్పుడప్పుడు చూస్తున్నాం. దేశభక్తిని కూడా వారు వ్యాపారమయం చేస్తున్నారు. సెలవు రోజుల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు వచ్చినట్లయితే అనేక కార్పోరేట్ కళాశాలలు, మరికొన్ని ప్రయివేట్ విద్యాలయాలు తమ సంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నాయి. అందుబాటులో ఉన్న కొద్ది మంది సిబ్బంది మరియు విద్యార్థులతో నామమాత్రంగానే జెండావందన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమాలని కూడా స్వల్ప వ్యవధిలోనే ముగిస్తున్నారు. మన జాతీయ జెండా ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద భావాలకు ప్రతిరూపం. భారతదేశంలో నివశించే అన్ని వర్గాల ప్రజల యొక్క మనోభావాలను మన జెండా ప్రతిబింబింప చేస్తుంది. విద్యాలయాలు, కళాశాలలు జాతీయజెండా పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా కార్యక్రమాలు రూపొందించాలి. విద్యార్థులకు మన దేశనాయకులు చేసినటువంటి త్యాగాలు వివరించేందుకు కొన్ని ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయ్యాలి. ప్రతి నిభందనను చట్టం ద్వారానే అమలు చేయాలంటే ఆచరణ సాధ్యం కాదు. భవిష్యత్ లో విద్యార్థులకు దేశం పట్ల ప్రేమ, ప్రజల పట్ల సోదరభావం కలగాలంటే అధ్యాపకులు, ఉపాధ్యాయులు కొంత సమయం కేటాయించి స్వాతంత్ర్య పోరాట నేపథ్యం గురించి వివరించాలి. అప్పుడే జాతీయజెండాను అందించిన పింగళి వెంకయ్యకు మనం నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది.

# విప్లవోధ్యమ మార్గదర్శి కామ్రేడ్.రాయల చంద్రశేఖర్ అన్నకు, విప్లవ జోహారులు పండూరి. వీరబాబు.



**దమ్మపేట : జూలై 22**

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ నాయకులు, కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ , రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, (ఏ ఐ పి కే ఎస్ )రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్. 2024 జూలై 16 నాడు ఖమ్మం పట్టణంలో రైలుప్రమాదంలో మరణించాడని ఆయన మృతి విప్లవో ద్యమానికి తీరని లోటని, ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు పండూరి వీరబాబు తెలిపారు.దమ్మపేట మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు కామ్రేడ్. రాయల. చంద్రశేఖర్ చిత్రపటానికి పూలతో నివాళులు హార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: కామ్రేడ్. రాయల. చంద్రశేఖర్ సుదీర్ఘ రాజకీయం అనుభవము కలిగిన వారు. విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్యంగాను, బహిరంగంగాను అనేక ఒడుదొడుగులను ఎదుర్కొని ముందుకు సాగిన గొప్ప స్ఫూర్తి ప్రదాత అన్నారు. కార్యక్రమంలో సి పి ఐ (ఎం ఎల్ )మాస్ లైన్ నాయకులు పండురి వీరబాబు, జుంజునూరి నాగరాజు, రొక్కాల అనిల్ కుమార్, సేలం రాజు, కనకపుడి గోపి,గంగాధర్, నాగమణి, జుంజునూరి ముక్తేశ్వరి,పాలగడి సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న ఎస్సై కొమురయ్య.....



**పెంచికల్ పేట్ :జులై 21**

:కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలం బొంబాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్వాల్ వాడ లో శనివారం రోజున గోగు. అంకుబాయి ఇల్లు భారీ వర్షానికి కూలి పోయిన సమాచారం తెలుసుకున్న ఎస్సై కొమురయ్య ప్రమాదం జరిగిన స్థలంలో ఇంటిని పరిశీలించి,బాధితురాలు వివరాలు అడిగి 2000 రూ ,, నగదు 40 కిలోల బియ్యం , బ్యాంకెట్ లను బాధితురాలకు అందించి. మానవత్వం చాటుకున్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుస్తున్న భారీ వర్షాలకు ప్రమాదం గా ఉన్న ఇండ్లలో ఉండొద్దని అన్నారు. బాధితురాలకు వేరేచోట ఉండటానికి రేకులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై. ప్రభాకర్ హెడ్ కానిస్టేబుల్ సారయ్య సామజిక కార్యకర్త చప్పిడి. ప్రకాశ్ చౌదరి.గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి ప్రజాతంత్ర సమైక్య జనరల్ బాడీ సమావేశంలో పోస్టర్ విడుదల




**నారాయణఖేడ్ : జూలై 22,** అఖిల భారత విద్యార్థి ప్రజాతంత్ర సమైక్య జాతీయ జనరల్ బాడీ సమావేశాల పోస్టర్ ను నారాయణ్ ఖేడ్ లో విడుదల చేశారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కుమార్ మాట్లాడుతూ చదువు,పోరాడు, సాధించు అనే నినాదంతో విద్యార్థి సమస్యలపై అనేక సంఘులు పోరాటం చేస్తున్నవి,ఈ ఉద్యమంలో భాగంగా 18 రాష్ట్రాలలో తమ సంఘం బలపరచడం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్య పట్టణం హైదరాబాద్ లో జాతీయ జనరల్ బాడీ సమావేశాలు జరగనున్నాయి.కేంద్రం లో మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భా జ ప ప్రభుత్వం విద్యను కాషాయ మాయం చేయాలని రెండో సారి గెలిచినప్పుడే చూసింది పాఠ్య పుస్తకాల్లో ఉన్న ఎందరినో స్వతంత్ర పోరాట నాయకులను తొలగించింది.అని కుమార్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్,అరుణ్ ,రాజు పాల్గొన్నారు.

# వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా యాసిఫ్



**వర్ధన్నపేట ప్రతినిధి : జులై 22**

తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ జనగామ జిల్లా అధ్యక్షునిగా ఎండీ యాసిఫ్ నియామకమయ్యారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన యాసీఫ్ గత కొన్నేళ్లుగా వెయిట్ లిఫ్టింగ్ పై ప్రత్యేక ద్రుష్టి సారించి పలువురిని ప్రోత్సహించారు. వెయిట్ లిఫ్టింగ్ తో శారిరక దారుఢ్యం పెంపొ ంది ంచుకోవడంతోపాటు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఏర్పడుతుంది. ఆదివారం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శృతి ముకూరి నుంచి ఆయన నియామాక పత్రం అందుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియమించడం సంతోషకరమని మరింత ఉత్సహంతో పని చేస్తానని తెలిపారు.

## హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కోతి వీరన్నను పరామర్శించిన రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి



**వర్ధన్నపేట ప్రతినిధి : జులై 22** ,రాయపర్తి టౌన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోతి వీరన్న అనారోగ్యానికి గురై హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని అతని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్, మండల నాయకులు ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాయపర్తి టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పీరని ప్రవీణ్ తదితరులు. పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**-ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**



**చెన్నారావుపేట,22 జూలై**

ఈనెల 23 నుంచి జరగబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్.ప్రభుత్వ విద్యాసంస్థలు, యూనివర్సిటీలో, గురుకులాలలో సంక్షేమ హాస్టల్లో,మోడల్ స్కూల్ లో అనేక సమస్యలు ఉన్నాయని, వీటికి అధిక నిధులు కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్.డీ.ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గూడ సాయిరాం,నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజ్, రాకేష్,వంశీ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణమాఫీ సంబరాలు, పాల్గొన్నఎమ్మెల్యే కోరం కనకయ్య





**గార్ల :జులై 22,**

గార్ల మండల పర్యటనలో భాగంగా పలురకాల పనులను ప్రారంభించారు, పుల్లూరు పోచారం, కొండలమ్మ చెరువులను సందర్శించి చెరువుల కింద ఉన్న కాలువలను పరిశీలించి వాటి మరమ్మత్తుల పనులను ప్రారంభించిన అనంతరం ముల్కనూర్ గ్రామపంచాయతీ రైతు వేదికల్లో జరిగిన రైతుల రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్నారు, ముల్కనూర్ స్థానిక ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్ ఘనంగా స్వాగతించిన అనంతరం ఆయన సభావేదికపై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ రైతుల కళ్ళల్లో ఆనందాన్ని చూసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని రైతులను రాజులను చేయడమే వారి ఎజెండాగా తీసుకున్నారని, రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే స్పందించి వారికి న్యాయం చేకూరేలా చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరభిషేకం చేసి రైతులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుర్గ ప్రసాద్, ఎంపీపీ నాగరాజు, ముల్కనూర్ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, జడ్పిటిసి ఝాన్సీ, ఇల్లెందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, ధనియాకుల రామారావు, గంగావత్ రాంసింగ్,పాష, మోతిలాల్, బాబూలాల్, రవి, హాథిరాం తదితరులు పాల్గొన్నారు.

# అందుకే శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్సీ ఇచ్చాం



మూడు ఫార్మాట్లలో ఆడగలిగే సామర్థ్యం ఉండటంతోనే టీమిండియా యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. టీమిండియా టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌ను నియమించిన భారత సెలెక్షన్ కమిటీ.. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. టీ20 ప్రపంచకప్ 2024లో రోహిత్ శర్మకు డిప్యూటీగా వ్యవహరించిన హార్దిక్ పాండ్యాను సెలెక్టర్లు సారథ్య బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించారు. అతని ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని అగార్కర్‌తో పాటు నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తెలిపాడు. శ్రీలంక పర్యటనకు వెళ్లే ముందు సోమవారం ఈ ఇద్దరూ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ పర్యటనకు ఎంపిక చేసిన టీ20, వన్డే జట్లుకు సంబంధించిన వివరాలతో పాటు, భవిష్యత్తు ప్రణాళికలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు గంభీర్, అగార్కర్ ఓపికగా సమాధానాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్సీ చేయడం వెనుక ఉన్న కారణాన్ని అజిత్ అగార్కర్ వెల్లడించాడు. 'మూడు ఫార్మాట్లు ఆడే సామర్థ్యం శుభ్‌మన్ గిల్‌కు ఉందని మేం భావించాం. గతేడాదిగా అతను నిలకడగా రాణిస్తున్నాడు. దాంతోనే అతన్ని భవిష్యత్తు సారథిగా తీర్చిదిద్దాలని మేం భావించాం. సీనియర్ల నుంచి పాఠాలు నేర్చుకునేలా వైస్ కెప్టెన్సీ అవకాశం ఇచ్చాం. సూర్య, రోహిత్‌లకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ పాఠాలు నేర్చుకుంటాడు. కెప్టెన్ గాయపడినా.. ఫామ్ కోల్పోయినా.. ఆకస్మాత్తుగా కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే సవాల్‌ను మళ్లీ ఎదుర్కోవద్దనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే శుభ్‌మన్ గిల్ తన సారథ్య ప్రతిభను చాటుకున్నాడు. దాంతోనే అతనికి కొంత అనుభవం కావాలని భావించాం. జీవితంలో ఎలాంటి గ్యారంటీలు ఉండవు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అతనే సరైనోడనిపించింది.'అని అజిత్ అగార్కర్ చెప్పుకొచ్చాడు. శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా.. వైస్ కెప్టెన్‌గా జట్టును నడిపించిన అనుభవం ఉంది. భారత్ గెలిచిన 2018 అండర్ 19 ప్రపంచకప్‌లో పృథ్వీ షాకు శుభ్‌మన్ గిల్ డిప్యూటీగా వ్యవహరించాడు. దేశవాళీ క్రికెట్‌లోనే కెప్టెన్సీ చేశాడు. డియోధర్ ట్రోఫీలోనూ ఓ జట్టుకు సారథ్యం వహించాడు. ఇటీవల జింబాబ్వే పర్యటనలో టీమిండియాను అద్భుతంగా నడిపించి 4-1తో సిరీస్ గెలిచాడు. టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ.. వన్డే, టెస్ట్‌ల్లో కెప్టెన్‌గా కొనసాగనున్నాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో టీమిండియాను నడిపించనున్నాడు. సూర్య.. టీ20లు మాత్రమే ఆడుతాడని అగార్కర్ స్పష్టం చేశాడు. సూర్య ఇప్పటికే 7 మ్యాచ్‌ల్లో జట్టును నడిపించి 5 విజయాలు అందించాడు.

# జో రూట్ సచిన్ టెస్టు స్కోరును అధిగమిస్తాడు



టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సచిన్ టెండ్యూలర్ ఉన్న విషయం తెలిసిందే. 200 టెస్టుల్లో 15921 పరుగులు చేశాడు. సచిన్ దరిదాపుల్లో కూడా ఎవరూ లేరు. ప్రస్తుత క్రికెటర్లలో ఇంగ్లండ్ బ్యాటర్ జో రూట్ మాత్రమే కాస్త దగ్గరగా ఉన్నాడు. ఇప్పటివరకు 142 టెస్టులు ఆడిన రూట్.. 11,940 పరుగులు చేశాడు. తాజాగా విండీస్‌పై రెండో టెస్టులో రూట్ సెంచరీ బాదాడు. దీంతో భవిష్యత్తులో సచిన్ రికార్డును అధిగమించే సత్తా రూట్‌కు మాత్రమే ఉందని ఇంగ్లీష్ మాజీ కెప్టెన్, కామెంటెటర్ మైకెల్ వాన్ అన్నాడు. విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్ వల్ల కాదని వ్యాఖ్యానించాడు. 'రాబోయే కొన్ని నెలల్లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా జో రూట్ నిలుస్తాడు. అలెస్టర్ కుక్ (12,472) కంటే కొద్దిలోనే వెనుక ఉన్నాడు. భవిష్యత్తులో సచిన్ టెండూల్కర్ రికార్డునూ అధిగమిస్తాడు. రూట్ గతంలో మాదిరిగా ఆచితూచి ఆడటం లేదు. దూకుడుగానే రన్స్ చేస్తున్నాడు. రూట్ నాణ్యమైన క్రికెట్ ఆడుతున్నాడు' అని టెలిగ్రాఫ్ కాలమ్‌లో మైకెల్ వాన్ రాసుకొచ్చాడు. వెస్టిండీస్‌పై రెండో టెస్టులో ఇంగ్లీష్ జట్టు 241 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. 384 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్ 143 పరుగులకే ఆలౌటైంది.

## హాకీ జట్టు గోల్‌కీపర్, మాజీ కెప్టెన్ పీఆర్ శ్రీజేశ సంచలన నిర్ణయం



భారత పురుషుల హాకీ జట్టు గోల్‌కీపర్, మాజీ కెప్టెన్ పీఆర్ శ్రీజేశ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అప్‌కమింగ్ పారిస్ ఒలింపిక్స్ 2024 తర్వాత అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఇప్పటికే మూడు సార్లు ఒలింపిక్స్ బరిలో నిలిచిన శ్రీజేశ్.. పారిస్ ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రదర్శన చేసి కెరీర్‌కు గుడ్‌బై చెప్పాలనుకుంటున్నాడు. 'పారిస్ ఒలింపిక్స్‌తో నా కెరీర్‌కు వీడ్కోలు పలికేందుకు సిద్ధమయ్యా. ఒలింపిక్స్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. నా కెరీర్‌కు అండగా నిలిచిన నా కుటుంబ సభ్యులు, సహచరులు, కోచ్‌లు, భారత హాకీ జట్టు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు. నాపై విశ్వాసం ఉంచిన అందరికీ కృతజ్ఞతలు. నా సహచర ఆటగాళ్లు బాధ, సంతోష సమయాల్లో పక్కనే ఉన్నారు. మేమందరం పారిస్ ఒలింపిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తాం. కచ్చితంగా మా పతకం రంగును మార్చాలనే లక్ష్యంతో ఉన్నాం.'అని పీఆర్ శ్రీజేశ్ పేర్కొన్నాడు. 2010 హాకీ ప్రపంచకప్‌తో కెరీర్ ప్రారంభించిన 36 ఏళ్ల శ్రీజేశ్.. ఇప్పటి వరకు 328 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి భారత్ సాధించిన ఎన్నో చిరస్మరణీయ విజయాల్లో భాగమయ్యాడు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత పురుషుల హాకీ టీమ్ బ్రాంజ్ మెడల్ గెలిచిన విషయం తెలిసిందే. ఈ కాంస్య పతకం గెలవడంలో శ్రీజేశ్ కీలక పాత్ర పోషించాడు. గోల్ పోస్ట్‌కు హీరోలా అడ్డుగా నిలిచి అనేక గోల్స్ ఆపాడు. జూలై 26 నుంచి ఆగస్ట్ 11 వరకు పారిస్ ఒలింపిక్స్ జరగనుండగా.. భారత్ హాకీ టీమ్ తొలి మ్యాచ్‌ను న్యూజిలాండ్‌తో జూలై 27న ఆడనుంది. అర్జెంటీనాతో జూలై 29న, బెల్జియంతో ఆగస్ట్ 1న, ఆస్ట్రేలియాతో ఆగస్ట్ 2న తలపడనుంది.

## టీమిండియా తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా

# సాయిరాజ్ బహుతులే



శ్రీలంకతో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు భారత్ జట్టు నేడు అక్కడికి బయల్దేరనుంది. జూన్ 27 నుంచి టీ20 సిరీస్, ఆగష్టు 2 నుంచి వన్డే సిరీస్ ఆరంభం కానుంది. ఈ పర్యటనలో టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు తీసుకోనున్నాడు. అయితే హెడ్ కోచ్‌గా గౌతమ్ ఎంపికయినా.. సహాయక సిబ్బంది ఎవరనే ఉత్కంఠ ఇంకా కొనసాగుతోంది. గౌతీ సిఫార్సు చేసిన జాబితాలో కొందరికి బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. మరికొందరిని మాత్రం అంగీకరించట్లేదు. త్వరలోనే దీనిపై క్లారిటీ రానుంది. టీమిండియా అసిస్టెంట్ కోచ్‌లుగా అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ దస్కాటెల ఎంపిక దాదాపు ఖాయమైందని తెలుస్తోంది. బౌలింగ్ కోచ్ నియామకం మాత్రం ఇంకా పూర్తి కాలేదు. బౌలింగ్ కోచ్ రేసులో భారత మాజీ పేసర్లు ఆర్ వినయ్ కుమార్, లక్ష్మీపతి బాలాజీలతో పాటు దక్షిణాఫ్రికా దిగ్గజం మోర్నీ మోర్కెల్ రేసులో ఉన్నారు. గంభీర్ మాత్రం మోర్నీనే కావాలని బీసీసీఐతో చెప్పాడట. బౌలింగ్ కోచ్ విషయంలో భారత మాజీ క్రికెటర్లనే ఎంపిక చేయాలని బీసీసీఐ భావించినా.. గౌతీ మాత్రం మోర్నీనే కావాలంటున్నాడట. దాంతో శ్రీలంక టూర్ కోసం తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా సాయిరాజ్ బహుతులేని బీసీసీఐ నియమించింది. ఇంతకీ ఎవరీ బహుతులే అని నెటిజన్స్ నెట్టింట ఆరా తీస్తున్నారు. భారత్ తరఫున సాయిరాజ్ బహుతులే 2 టెస్టులు, 8 వన్డేలు ఆడారు. 1997లో భారత్ తరఫున అరంగేట్రం చేసిన బహుతులే.. రెండు ఫార్మాట్‌లలో కలిపి 5 వికెట్లు పడగొట్టి, 62 రన్స్ చేశారు. లెగ్ స్పిన్నర్ అయిన బహుతులేకు కోచ్‌గా మంచి అనుభవం ఉంది. 2014లో కేరళ క్రికెట్ జట్టుకు, 2015లో బెంగాల్ క్రికెట్ జట్టుకు కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2018 ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నారు. ప్రస్తుతం బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)లో ఆయన సేవలు అందిస్తున్నారు. శ్రీలంక పర్యటన అనంతరం బహుతులే తిరిగి ఎన్సీఏకు చేరనున్నారు. లంక పర్యటన లోగా బీసీసీఐ సహాయక సిబ్బంది ఎంపిక పూర్తవుతుంది.

## అసుస్ ఆల్ ఇన్ వన్ డెస్క్‌టాప్..

# రూ.60,990లకే లభ్యం..!



ప్రముఖ టెక్నాలజీ సంస్థ అసుస్ భారత్ మార్కెట్లో ఆల్-ఇన్- వన్ డెస్క్ టాప్ కంప్యూటర్ ఆవిష్కరించింది. అసుస్ ఏఐఓ ఎం3702 పేరుతో వస్తున్న ఆల్-ఇన్-వన్ డెస్క్ టాప్ కంప్యూటర్ సీమ్ లెస్ యూజర్ ఎక్స్‌పీరియన్స్, పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ అందిస్తుంది. 27-అంగుళాల ఫుల్ హెచ్డీ ఐపీఎస్ యాంటీ గ్లేర్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 75 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతో స్టన్నింగ్ విజువల్స్ డెలివరీ చేస్తుంది. 250 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. వందశాతం ఎస్ఆర్జీబీ కలర్ ఆక్యురసీతో వస్తుంది. వర్క్ అండ్ ఎంటర్‌టైన్ మెంట్‌కూ పర్‌ఫెక్ట్‌గా ఉపయోగించుకోవచ్చు. అసుస్ ఏఐఓ ఎం3702 డెస్క్ టాప్ కంప్యూటర్.. ఏఎండీ ర్యేజెన్ 5 752ఓయూ మొబైల్ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 4-కోర్ 8-థ్రెడ్ ప్రాసెసర్ ఉంటుంది. ఎఎండీ రేడియాన్ గ్రాఫిక్స్ తో వస్తున్న ఈ కంప్యూటర్ క్యాజువల్ గేమింగ్ కోసం వీడియో ప్లే బ్యాక్ నుంచి ప్రతిదీ స్మూత్ విజువల్ అందిస్తుంది. 16 జీబీ ర్యామ్ తో వస్తున్న అసుస్ ఏఓఐ ఎం3702 డెస్క్ టాప్ కంప్యూటర్ మల్టీ టాస్కింగ్ కోసం పని చేస్తుంది. అదనంగా 512 జీబీ స్టోరేజీ కెపాసిటీ ఉంటుంది.ఫాస్ట్, రిలయబుల్ వైర్ లెస్ కనెక్షన్లకు వై-ఫై 6ఈ, బ్లూటూత్ 5.3 కనెక్టివిటీ కలిగి ఉంటుంది. కెసింగ్టన్ లాక్, 3.5 ఎంఎం కాంబో ఆడియో జాక్, యూఎస్బీ 2.0 టైప్ ఏ పోర్ట్, 2 ఇన్ 1 కార్డ్ రీడర్ (ఎస్డీ/ఎంఎంసీ) ఉంటాయి. డీసీ ఇన్ పర్ట్, ఆర్జే 45 గిగాబైట్ ఈథర్ నెట్, హెచ్డీఎంఐ ఇన్ అండ్ ఔట్ పోర్ట్స్, మరో యూఎస్బీ 2.0 టైప్ -ఏ పోర్ట్, యూఎస్బీ 3.2 జెన్ 1 టైప్ సీ పోర్ట్, మూడు యూఎస్బీ 3.2 1 టైప్ %-% ఏ పోర్ట్స్, సెకండ్ 2- ఇన్ 1 కార్డ్ రీడర్ తదితర ఫీచర్లు ఉంటాయి.యూజర్ ప్రైవసీని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన అసుస్ ఏఐఓ ఎం3702 డెస్క్ టాప్ కంప్యూటర్ లో 1080పీ ఫుల్ హెచ్డీ వెబ్ కామ్ ఉంటుంది. ఆడియో క్వాలిటీ కోసం మైక్రో ఫోన్, స్టీరియో స్పీకర్లు కూడా ఇస్తారు. ఈపీఈఏటీ సిల్వర్ రేటింగ్ తో ఎకో ఫ్రెండ్లీగా వస్తున్న అసుస్ ఏఐఓ ఎం3702 డెస్క్ టాప్ కంప్యూటర్ ధర రూ.60,990 పలుకుతుంది. అసుస్ ఈ-షాప్, అసుస్ ఎక్స్ క్లూజివ్ స్టోర్స్, అమెజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ కామర్స్ ప్లాట్ ఫామ్స్ లో లభిస్తుంది. ఈ డెస్క్ టాప్ కంప్యూటర్ ఇంట్లోనూ, ఆఫీసులోనూ వాడుకునేందుకు అద్భుతమైన చాయిస్ గా ఉంటుంది.

## ఫోన్ నంబర్ అవసరం లేకుండా

# త్వరలో వాట్సాప్ చాటింగ్.. !

ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ యూజర్ల సౌకర్యార్థం రోజుకు ఫీచర్ తీసుకొస్తున్నది. తాజాగా యాప్ కోర్ ఫీచర్‌లో కీలక మార్పు తీసుకు రాబోతున్నది. సాధారణంగా మొబైల్ ఫోన్ ఆధారంగా వాట్సాప్ పని చేస్తుంది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదని వాబీటా ఇన్ఫో చెబుతోంది. యూజర్లు తమ ప్రొఫైల్స్ కోసం విశ్వజనీన యూజర్ నేమ్ క్రియేట్ చేసుకుని వాట్సాప్ అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. ఈ యూజర్ నేమ్స్ తో ప్రతి ఒక్కరూ తమ వాట్సాప్ ఖాతాలను తెరవడంతోపాటు వాటిల్లో చాటింగ్ చేయొచ్చు. అయితే, ఇది ప్రస్తుతానికి వాట్సాప్ వెబ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

# యూజర్ల పోర్టబిలిటీ ఎఫెక్ట్..

## మళ్లీ రూ.999 ప్లాన్ తెచ్చిన జియో.. అదే బాటలో ఎయిర్ టెల్ కూడా..!



మొబైల్ ఫోన్ యూజర్ నుంచి సగటు ఆదాయం పెంచుకునే లక్ష్యంతో ఇటీవలే ప్రముఖ టెలికం సంస్థలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ సంస్థలు తమ మొబైల్ ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ ప్లాన్ల చార్జీలు పెంచేశాయి. రిలయన్స్ జియో దీర్ఘకాలిక వ్యాలిడిటీతోపాటు వివిధ ప్లాన్లపై 10 నుంచి 27 శాతం చార్జీలు పెంచేసింది. అన్ని ప్లాన్లలోనూ మార్పులు చేసిన జియో.. తిరిగి రూ.999లతో కూడిన ప్లాన్ పునరుద్ధరించింది. ఈ నెల మూడో తేదీన పెంచిన చార్జీలతో ఆ ప్లాన్ టారిఫ్ రూ.1,199గా ఉండేది. టారిఫ్ చార్జీలు పెంచక ముందు రూ.999 ప్లాన్ కేవలం 84 రోజులకే వ్యాలిడిటీ ఉండేది. కానీఇప్పుడు దాన్ని 98 రోజులకు మార్చేసింది. గతంలో రోజూ 3జీబీ డేటా ఇచ్చిన జియో.. ఇప్పుడు దాన్ని 2జీబీ డేటాకు తగ్గించింది. మరోవైపు ఎయిర్ టెల్ సైతం రూ.979 ప్లాన్ కింద రోజూ 2జీబీ డేటా ఆఫర్ చేసింది. రోజూ 100 ఎస్ఎంఎస్‌లతోపాటు అన్ లిమిటెడ్ వాయిస్ కాల్స్ చేసుకోవచ్చు. ఈ ప్లాన్ 84 రోజులు వ్యాలిడిటీ కలిగి ఉంటుంది. ఈ ప్లాన్‌లో 5జీ అన్ లిమిటెడ్ డేటా కలిసి ఉంటుంది. అదనంగా 56 రోజుల పాటు ఫ్రీ అమెజాన్ ప్రైమ్ మెంబర్ షిప్ అందిస్తుంది. 5జీ డేటా ప్లాన్ల కింద రోజూ 2జీబీ డేటా లేదా 4జీబీ డేటాను అందించేందుకు ఎయిర్ టెల్, జియో సంస్థలు అన్ లిమిటెడ్ 5జీ డేటా ఆఫర్ చేస్తున్నాయి. జియో కనీసం నెలవారీ ప్లాన్ కింద రూ.349, ఎయిర్ టెల్ రూ.379 ప్లాన్ తెచ్చాయి. 5జీ బూస్టర్ ప్లాన్ల కింద రోజూ 4జీబీలో ఒకటి నుంచి 1.5 జీబీ డేటా అందించేందుకు జియో రూ.101, ఎయిర్ టెల్ రూ.151 ప్లాన్ అమలు చేస్తున్నాయి.

## వచ్చే ఏడాది భారత్ మార్కెట్లోకి మారుతి తొలి ఈవీ కారు ఈవీఎక్స్..!

పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని తగ్గించుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. గతంతో పోలిస్తే మధ్య తరగతి వర్గాల ప్రజలు కార్లలో ప్రయణించడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో సంప్రదాయ పెట్రోల్ లేదా డీజిల్ మోడల్ కార్లతోపాటు ఈవీ, హైబ్రీడ్ టెక్నాలజీ కార్ల తయారీ వైపు పయనించేందుకు సిద్ధమవుతోంది. మారుతి సుజుకి మాతృసంస్థ సుజుకి మోటార్ కార్పొరేషన్. భారత్ మార్కెట్లో తన పట్టును కాపాడుకుంటూనే క్రమంగా ఎలక్ట్రిక్ వాహనాలు లేదా ఈవీల వైపు తమ అన్ని మోడల్ కార్లను మళ్లించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నది. అందులో భాగంగా తొలిసారి పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనం 'ఈవీఎక్స్ (%వఎశ%)' కారును వచ్చే ఏడాది భారత్ మార్కెట్లో ఆవిష్కరించేందుకు సిద్ధం అవుతున్నది. మరోవైపు హైబ్రీడ్ టెక్నాలజీ బేస్డ్ కార్లపైనా ఫోకస్ చేస్తున్నది. జపాన్ తర్వాత మూడు కోట్ల కార్ల తయారీ మైలురాయిని దాటిన భారత్ మార్కెట్.. సుజుకి మోటార్ కార్పొరేషన్ కు చాలా కీలకం. 1983 నాటి పరిస్థితులను బేరీజు వేసుకున్న మారుతి సుజుకి.. తన సేల్స్ పెంచుకుంటూ ముందుకు సాగుతున్నది. ఇతర కార్ల తయారీ సంస్థల నుంచి పోటీ ఎదురవుతున్నా హైబ్రీడ్ టెక్నాలజీలతో మార్కెట్లో తన వాటాను కాపాడుకునేందుకు మారుతి సుజుకికి అవకాశాలు పుష్కలం. భారత్ మార్కెట్లో తమ స్థానాన్ని తిరిగి పొందడం సాధ్యమేనని సుజుకి మోటార్ కార్పొరేసన్ ఉపాధ్యక్షుడు కెనిచి అయుకవా చెప్పారు. మధ్య, దీర్ఘకాలికంగా తమ మార్కెట్ విస్తరిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794